



దు వ్రా శ్రీ రా [illegible]

Annamedu.
Nayudupet Po
Nellore D*t*

Reg. No. M. 2580



జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు.

సంపుటము ౨ | శనివారము [illegible] | నెల్లూరు | సంచిక ౨

రావు! శిస్తువసూలుకు, అరెస్టువారంటులా?

మా వెంకటగిరి యెస్టేటువారి చర్యలు నానాటి కి శృతిమించుచున్నవి. క్రమముగా శిస్తువసూలుకాని పద్దులకు దావాచేయుటయు ప్రతివాదులకు నోటీసులు జారీగాకనే డిక్రీలు పొందుటయు [illegible] చ్చినప్పటికి డిక్రీలు వసూలుచేయుటయు వృద్ధక్షయము తో [illegible] రైతులను అవమానపరచవలెననెడి దురుద్దేశ్యముతో రైతులకు అరెస్టువారంటులు పెట్టుటయు కలుగు జూచుచున్నాము. లేటు మహారాజాగారి కాలము కస్తుకట్టలేని రైతువద్ద ప్రామిసోటు వ్రాయించుకొని క్రమముగా వసూలుచేయుటకిద్దు. అరెస్టువారంటులన్న సంగతి ఆకాలములో లేదు.

నేడు ఓట్ల జాబితాలో ఈ బాధమరింత వికృతమైనది. యేరైతు తనకుగాని తన యిలాకా సల్లకుగ్గాని ఓటీవ్వడో వారిమీదంతయు యీ బ్రహ్మాస్త్రము ప్రయోగింపబడుచున్నది. ఈఓట్లబాధ, గాదిక్రింద పందికొక్కు పోషణకుగా ఉపయోగపడుచున్నది. పోలాయిడివిజన్ మీద యీ అస్త్రముల నాడ చెరుకుటకు ప్రత్యేకముగా ఒకఆఫీసరును నియోగించిరట! వారు తాలూకాలపైబడి యేమాత్రము క నికరముగాక అరెస్టువారంటుల పెట్టుటని సలహా నిచ్చుచున్నారట. ప్రస్తుత యీకథంతా ఓట్లతో నా శ్యకే సంబంధించినదని తెలియుచున్నది. ముందు క్రి వెలుగూర్లు కెళ్ళి అరెస్టువారంటులు సిద్ధపెట్టుటయు, వెనకేరుం జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారును వైస్‌ప్రెసిడెంటుగారును నాయుడుపేట, సూళ్లూరుపేటలలో మకాముచేసి గుసగుసలు జరుపుటయు మాడ రాబోవు క్రొత్త సంస్కరణలకు నాంది గా టలు కొట్టుచున్నారో?యని యూహించ వలసియున్నది.

ముప్పది గ్రామములకు పాయిదలనిచ్చు నెరకాల్వ, కోటపోలూరు గ్రామ చెర్వు మొదలగునవి 50 సం-గా రిపేరులేక పోవుటయు, నీటి వసతులు సరిగాలేనందున పైరుకు కూన్యత గలుగుటయు, ఓట్లనా సంవత్సర రెమిషనులు యివ్వక పోవుటయు, రైతు కారణములచేత సరిగా రైతుసిస్తు గట్టజాలకపోవుటచే దావాలుచేసి డిక్రీలుపొందుటయు, డిక్రీలపైనను క్రమముగా స్థిరాస్థిపై వసూలుపలుపక అరెస్టువారంటుల పెట్టుటయు ఇదంతయు రాబోవు కాలపు మార్పు సూచనలా యని భయమెత్తుచున్నది.

మొన్నటి వెంకటగిరి పోరాటములో పనిచేసిన వారిమీద గూడ యీదారుణాస్త్రముల నుపయోగించవలెనని హుకుముట! ఒకవంక రాజభక్తియున్నాము అని మరొకవంక లాఠీదెబ్బలు! దీనినెట్లుసహింతుమో కాలమే నిరూపింపవలెను.

60 సం-ల నాటి వృద్ధుడు చామలపల్లి రామయ్యఅనువారిని అరెస్టువారంటుపై పట్టుకొని జైలుకు పంపినపుడు అతడు కార్చిన కన్నీళ్లు ఇట్టి [illegible] చర్యల రూపుమాపుగాక. యిట్టిసంతోషములను [illegible] బాధ లనుభవించుచున్నాము. [illegible] మహారాజా [illegible] వారు:— [illegible] గుప్తసలహాలనియ్య [illegible] నెందరి కనియు [illegible] అనియు, జమీందారుగారిని సర్వసమయముల సులభముగా రైతుబిడ్డల [illegible]

[illegible]

కూడనియు, సిబ్బంది తో ఆలోచించిన రైతుకుచేయు చెరుపెల్లను అర్థమైనాక కాపాడవలెనియు, కన్న బిడ్డలవలెనే భావించవలసిన రైతులకు గోడు గోడనిపించుటయు మహారాజావారికి తగినదనియు, విరోధులపై మాప వలసిన పలపాతికను [illegible] వలసిన తమ రైతులపై చూపవలదనియు వినతి చేయుచున్నాము. ఈ విషయమున సుమతిపద్యమును జ్ఞప్తికి తెచ్చుకొనుట కోరుచున్నాము.

"దగ్గర కొండెము సెప్పెడు ప్రగ్గడ పలుకులకు రాజు ప్రియుడై మరితా నెగ్గు ప్రజకాచరించుట బొగ్గులకై కల్పతరువు బొడచుట సుమతీ!"

మెస్సెటు శ్రేయోభిలాషి.

[illegible] సమాచారములు.

ధాన్యపుకొట్ల బాధలు.

అయ్యా!

[illegible] 24 [illegible] 10 [illegible] 1 కి 1 [illegible] 1/2 [illegible]

[illegible] 1936 [illegible]

[illegible] 1936 [illegible]

[illegible] 1 కి 40 ల కంటె మించి యుండదు. [illegible] 1 కి 80 [illegible]

[illegible]

ఇట్లు,
ఒక రైతు.

[illegible] 4 [illegible] 2. [illegible]

జమీందార్లు [illegible] మానితే బాగుంటుంది!

ఒక న్యాయమూర్తి తీర్పు-

[illegible] ఒక జమీందారు [illegible] ఒక స్త్రీని [illegible] స్త్రీ [illegible]

[illegible]

బెంగాలులో ఎస్టేట్లవేలములు

14,202 ఎస్టేట్లు శిస్తుబాకీలకింద

1928-29 సంవత్సరములో 16 వేల ఎస్టేట్లు శిస్తులు బాకీపడెను. 1929-30 సంవత్సరములలో 14, 202 ఎస్టేట్లు శిస్తులు బాకీపడెను. [illegible] 9 [illegible] 1929-30 సం [illegible]

[illegible]

[illegible] 200 [illegible] 12 [illegible]

[illegible] 1186 [illegible] 34 [illegible]

[illegible] 1206 [illegible] 114 [illegible] 339 [illegible] 22 [illegible]

[illegible] — పెద్దపులి ప్రవేశము.

[illegible] 3 [illegible]

[illegible]

వెంకటగిరి సంస్థాన పాలన కళాశాల పాలన ఒకటే!

—(౧)—

నూతన భవన నిర్మాణావశ్యకత.

[వెం. రా. కళాశాలకు సంబంధించిన విషయములను గూర్చి మావిశేష వ్రాతల వ్యాసములలో నిది మొదటిది. పాఠకులు విషయ గాంభీర్య మెరిగి మనస్సుకై మాపత్రికలో ఇకరాబోవు వ్యాసములను గూడ చదువుదురుగాక యని ప్రార్థనాపూర్వకము.]

బ్రాంచిస్కూలు భవనము.

బజారులోనుండిన బ్రాంచిస్కూలు భవనము 1931 సెప్టెంబరుమాసమున కూలిపోయినది. నాలుగైదుమాసములు కమిటీ సభ్యులు [illegible] ఆసక్తితో కాలము గడపిరి. ఇంతలో వేసవికాలపు సెలవులు వచ్చినవి. సెలవులలో మరమ్మతు చేయవచ్చునని యు, కావలసినంత కాలమున్నదనియు యూహించి ఎల్లరు మిన్నకుండిరి. వీరనుకున్నట్లు జరుగకయే మే జూన్‌మాసములు కూడ గడచిపోయెను. జూలై 1 వ తేదికి భవనమేదియు లేకపోవుట సంభవించుటచే బ్రాంచిస్కూలు బాలురనుగూడ ముఖ్యస్థానమందు తమ స్వంత పాత భవనములలో సమావేశపరచుటకు నిశ్చయించుకొనిరి. బ్రాంచిస్కూలు బాలురకు 7 గంటలనుండి 10 గంటలవరకు భవనములోనుండునట్లు, కాలేజి హైస్కూలు బాలురకు 10-30 గంటలనుండి 4-30 గంటలవరకు నుండునట్లును ఏర్పాటు గావించుకొనిరి. 1920 సంవత్సరమునకు మునుపు అనగా కళాశాల ప్రతిష్ఠకు పూర్వము ఈ స్వంతభవనములలో ఒకటి హైస్కూలుమాత్రము అనగా 4. 5. 6. ఫారములు మాత్రమే సమావేశపరచబడెను. ఇప్పుడు అదే భవనములలో కళాశాల, కాలేజి బ్రాంచి స్కూలును గూడ ఇమిడినవి.

ఇక బ్రాంచిస్కూలు విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆలోచింతము. 5 గంటలపనివు మూడుగంటలపనియైనది. ఏలన ప్రతిఘంటకు ముప్పది నిమిషములనే. గంటకొట్టినవెంటనే ఉపాధ్యాయుడు తరగతికి వచ్చుటలోను ఆ తర్వాత రిజిస్టరు వేయుటలోను, బాలురవ్రాతలను సవరించుటలోను, పదినిముషములు కడచిపోవును. కాన శేషించు 20 నిముషములతో నే [illegible]లుచున్నది. పాఠమునారంభించిన తర్వాత, ప్రశ్నించి దానిని ముగింపకయే ఉపాధ్యాయుడు వెళ్ళిపోవుట తటస్థించినది. ఇక ఆ 20 నిముషములలో ప్రధానోపాధ్యాయుని ప్రకటనలు ఒకప్పుడు వాగ్రూపముగను, ఒకప్పుడు లిఖితరూపముగను పలుమారు వచ్చుచు బాలురకు అల్లకల్లోలము జనింపజేయుచుండును. ఇవిగాక తరగతి బాలురు మధ్యాహ్న పా[illegible]ములు ఎండలోనేమి వానలోనేమి వీధివీధిగా తిరుగుటలో నిపుణులగుచున్నారు. బాలురు ఇట్లుండినచేకాని, పాశ్చాత్యులవలె ఉత్తరదక్షిణ ధ్రువములను కనిపెట్టుట, ప్రపంచము చుట్టురాక విమాన యానముచేయుట, మొదలగు అతిసాహసకృత్యములను తాముచేయుటకు ధైర్యస్థైర్యములు లేనివారగుదురు యని భారతీయాభివృద్ధిని కోరువారు చెప్పవచ్చును. అట్లే ఇప్పటి బ్రాంచిస్కూలు బాలురలో ఎవరైనను నొకసాహసకార్యమును గావించి అఖండఖ్యాతిని సంపాదించినచో, మనకమిటీ వారి ప్రస్తుత ప్రవర్తన సంస్తవనీయము. అందులకు మనమెంతయు కృతజ్ఞులమగుదుము. కమిటీసభ్యులలో 10 గురు న్యాయవాదులు. తక్కినముగ్గురు శేముషిలో వైవాహితో నెంతమాత్రము తీసిపోవువారుకారు. 13 గురిలోను ధనాఢ్యులుకలరు. కమిటీలో సభ్యులుగానుండుటకు కోరుదురేగాని, ఆసభ్యత్వమును పొందినపర్వాత, బాలురయొక్కయు, ఉపాధ్యాయులయొక్కయు ఉత్తమవృత్తి నాలోచింపక, వారి యభివృద్ధిని మనస్సున నుంచక, తమబాధ్యతలను విశాలహృదయముతో గ్రహింపక కేవలము నిశ్చల బుద్ధితో ప్రవర్తించు మనకమిటీ సభ్యుల గుణగణములను ఏమని కొనియాడవచ్చును. ఇప్పుడైనను నిద్రమేల్కాంచి, ఈసమస్యను తీర్చుటకుపూని తమ నిజాభిప్రాయమును ప్రజలకు వెల్లడిచేయుదురుగాక.

సైన్సులెక్చరు హాలు.

1920 వ సంవత్సరమున కళాశాలను స్థాపించిరి. హైస్కూలులో సెక్షనులు ఎక్కువచేసిరి. కళాశాలలో గూడ విద్యార్థుల సంఖ్య పెరిగినది. అయితే మనకమిటీసభ్యులు మాత్రము వారుకూర్చుండు వసతిని గూర్చి యాలోచించుట మానివేసిరి. విద్యార్థులవల్ల ఆదాయము ఎక్కువ వచ్చుచున్నదేకాని దానిలో నొకపాలైనను వారిసౌకర్యములకు వినియోగింపబడుటలేదు. ఇప్పుడు సైన్సుతరగతి ఇంటరు మీడియటు జూనియరు, సీనియరు క్లాసులకును, 6 వ ఫారము నాలుగు సెక్షనులకును 5 ఫారము నాలుగు సెక్షనులకును ఒకటే హాలు. 4 ఫారము సైన్సునిత్యము [illegible]తో మానివేసిరి. ప్రాక్టికల్ పనిలేని సైన్సును ముఖ్యముగా బోధించినను విద్యార్థుల మనస్సులలో చొరబడని విషయముల దృఢాభిప్రాయము. 4 ఫారమునైన్సు ఉపాధ్యాయుడు ప్రతిదినము ప్రతిగంట తనసామగ్రిని ఈ మూలక్లాసునుండి ఆ మూలక్లాసునకు పలుమారు వెళ్ళుచు, ఒకప్పుడు వెళ్ళయిందుము, తీర్చిన పింగాణి గ్లాసు గిన్నెలు నమ్ముకొనిరండిసుగుదా .తిరుగుచుండవలెను. ఒక్కొక్కప్పుడు సైన్సుహాలును కాలేజివారు ఆక్రమించినప్పుడు స్కూలువారు తియరీ పాఠమునైనను ఎక్కడెంచీలమధ్య చెప్పవలసియుండును. మనకమిటీ సభ్యులకు ఉపాధ్యాయుడనువానికి కొంతఆత్మగౌరవమున్నదను సంగతి పొత్తుగా తెలియనట్లున్నది. కావున, వేరొక సైన్సులెక్చరుహాలు అత్యావశ్యకమనియు, బాలురకేగాక ఉపాధ్యాయులకుగూడ అది చాలసుఖదాయకమనియు తెలుపుచున్నాను.

గ్రంథాలయము.

దీని దురవస్థను చూచువారికిని, వినువారికిని, పొంగిపొరలుచుండు దుఃఖము రాకమానదు. చెన్న రాష్ట్రమునందంతటను, ఎన్నియో కళాశాలలకు సంబంధించిన గ్రంథాలయములున్నవి కాని ఇంతటి విచారకరముగు స్థితి దెప్పుటలేదు. ఇదియెంతయు కళాశాల లుంబరుహౌస్'యని యనదగియున్నది. మరలు, మేకులు బయటబడ్డ రెండు 19 వ శతాబ్దపు మేజాలు, ఏదో ఒకసంగ్రామమున నాలుగవ కాలును పోగొట్టుకొన్నవేమో యనునట్లు రెండుకుర్చీలు ఈగ్రంథాలయమును అలంకరించి యుండెను. శ్రీ. మా. వెంకటరంగయ్యగారున్నప్పుడు ఒకసారి తప్ప, ఇటీవలయనగా ఈ పదేళ్ళుగా బాలుర ఉపయోగార్థముగాని, ఉపాధ్యాయులు రెఫరెన్సుకుగాని నూతనప్రచురణములను యథావిధిగా కొనుచుండక నిలచిపోయినది. ఆ ఆ తరగతుల ప్రతిసంవత్సరపు పఠనీయగ్రంథములకు అనుకొని సంవత్సరము కొత్త నెంబర్లనిచ్చి బీరువాలలో ఉంచెదరు. ఈ గ్రంథాలయము ప్రస్తుతము ఈ విధముగతప్ప ఇంకే విధమునను సహాయపడుచుండలేదు. అయినను నాకు గూడ ఒకమంచియుపయోగము దీనియందు కాన్పించుచున్నది. ఆధునిక భారతీయ చరిత్రకారులలో నెవ్వరైనను రావించి, వారిచే ఈగ్రంథాలయమునందు చెదపురుగులను, ఎలుకలను, బొద్దింకలను, ఒప్పుకొన్నచో అచ్చటనుండు ఇద్దరు మనుష్యులను, లెక్కగా చేయించి, వారు దీనిని గ్రంథరాజముగా మన కళాశాల గ్రంథమాలలో ద్వితీయగ్రంథముగా ప్రచురించుకొనవచ్చును. ఏనెలకునెల క్రొత్తగ్రంథములుగాని పుస్తకములను మనబాలురచేతనే కొనిపించవచ్చును. నవలనీయ గ్రంథములు తెప్పించుచున్నంరా?

(సశేషము.)

జమీందారీరైతు.

శనివారము.

౧౭—౩—౩౨.

సూపరెంటు మార్పు.

—:o:—

జిల్లాపోలీసు సూపరెంటెండెంటుగారగు సి. కరుణాకర నాయరుగారు బార్-అట్-లా- సెలవుపైని ఈనెల 14 తేది స్వగ్రామము వెళ్ళిరి. వీరు తొమ్మిదిమాసములు మాత్రమే ఈజిల్లాలో పనిచేసిరి. వెంకటగిరిజమీందారీలో జరుగుచుండినపోరాటమున వీరుజూపిన న్యాయవిచక్షణ రైతులుమరువజాలరు. గోవిందంరెడ్డిగారి లాఠీచార్జివిషయమునను, డాక్టరు లంకాసుందరంగారిఅరెస్టువిషయమునను న్యాయవిచారణ జరిపి క్రింది యధికారులను శిక్షించి అక్రమముల నాపిరి. నాయరు స్వతంత్రుడు, అబద్ధికుల నాదరించువాడుకాడు. తన అంతరాత్మకు అక్రమమని తోచినవిషయమున యావచ్ఛక్తిని వినియోగించిపని చేయుటలో నిరుపమానుడు. తిర్థంపాడు, మోపూరులందు పోలీసు వారి అత్యాచారములను, కనుగొనుటలో, మొదటివారుకాకపోయినను, వానికప్పిపుచ్చక నిజస్థితిని ఉన్నతోద్యోగులకెఱుకపరచిసర్వసౌఖ్యమును సరకుగొనక శాంతిస్థాపనకై అహోరాత్రములుపాటుపడినమండలాధికారులలో ప్రథములనిచెప్పవలయును. ఇంతమాత్రముచే కీర్తిశేషులైనయుం. యస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు చూపినధైర్యసాహసములలోటుకలిగించినట్లుచదువరులుభావింపజనదు. వారునాటిన బీజములే నాయరుగారుపోషిచేసిపెంచి ఫలవంతముజేసిరి మానవేంద్రుని సానుభూతి, కరుణాకరుని దయార్ద్రహృదయము, మ్యాస్టరుమేగారి న్యాయవిచక్షణ జమీన్రైతుయొక్క ఆశాలతను పెంపొందించుటలో సహాయపడియు రయితులయొక్క కష్టములుపూర్తిగ తీసివేయ లేకపోయినను వెంకటగిరిజమీన్ ఉద్యమము యొక్క నిజస్వరూపమును యదార్థతను అకుంఠితప్రాబల్యమును, దౌర్జన్య రాహిత్యమును, ప్రభుత్వ ఉద్యోగులకు కన్నులకుకట్టినట్లు తేటపఱచి నాగరికప్రపంచ దృష్టిని వందలకొలది సంవత్సరములనుండి మరుగుపడిచిన జమీన్రైతుయొక్కదుస్థితిని నేటికి ప్రపంచమునకు చాటగలిగినది. ఎందరెట్టిప్రయత్నములు చేసినను కరుణాకరనాయరునెల్లూరునందలియుద్యోగకాలమున నేరాజుకు, రైతుకు, యిరువురికిగౌరవమునకు లోటులేనివిధమునరాజీనియేర్పరుప గలిగి రైతులనుచెప్పరాని చిక్కులపాలుచేసిన పోలీసుకేసులను ఉపసంహరించి శాంతి మార్గమే మెట్టిబలవంతులకైననుఉత్తమోత్తమమనినిస్పష్టపరచి, సమస్తరైతుప్రపంచముయొక్క హృదయాంతరాళమునుండి వెలివిరియు కృతజ్ఞతావాహినియందు నోలలాడకలిగెను. రైతులయాక్రందనమును నిరంతరమువినుచుండుటచే యొక్క జినమైన నునిద్రాసుఖముల ననుభవింపక నేడుస్వస్థానమున విశ్రాంతిగైకొనుచున్న శ్రీకరుణాకరనాయరుగారిని హృదయపూర్వకముగా అభినందించు చున్నాము. సర్వేశ్వరుడు వారికి చిరాయురారోగ్యములు ప్రసాదించుగాక. ఇప్పటికైననుప్రభుత్వహృదయము మాయుద్యమముయొక్కనిజస్థితిని గ్రహించ గలిగినందులకు ధన్యులము,

గాంధిమహాత్ముని ప్రాయోపవేశదీక్ష.

నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గములు తీసివేయవలెనను శపథము.

తే 20 ది లోపలభారతీయులు, బ్రిటిషు క్యాబినెట్, దీనిని తొలగింపనిచో నిరశనవ్రతము నవలంభింతురు.

"మరణించు వరకు నిరాహారము."

అంబేద్కారు మెత్తబడుట-నాయకులసమావేశము.

ఈ మధ్య ప్రభుత్వమువారు ప్రకటించిన సాంఘిక పరిష్కారదత్తమునందు నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గముల నేర్పరచిరి. కానీ హిందూ సామాన్య నియోజక వర్గమునందుగూడ ఓటింగుహక్కు నొసంగిరి. ఇది హిందూసంఘ విభిన్నకారిఅనియు, శాస్త్రముచే బహిష్కరింప బడిన జాతి మరల చట్టముచే వేరుచేయబడునని జాతీయవాదుల వాదము. దీనికి అనుగుణ్యము నిమ్నజాతి నాయకుడు ఎం. సి. రాజా, హిందూసభా నాయకుడు మూంజీగారలు ఒక ఒడంబడిక కుదుర్చుకొనిరి.

కాని ప్రభుత్వ పక్షావలంబులు డాక్టర్ అంబేద్కర్, శ్రీనివాసన్ మొదలగువారు ప్రత్యేక నియోజక వర్గముల గావలయుననిరి. దీనికి తోడు తమ జాతి అంతయు దీనినే వాంఛించు చున్నదని లేనిపోని గాలిదుమారము లేవదీసిరి. అంబేద్కార్ మొదటి రౌండు టేబిల్ సభలో జాతీయ భావముల వెలిబుచ్చి ఎందులకో మరల మారి యిట్లయిరి.

గాంధిమహాత్ముడు మార్చి తే 11 ది మొదలు, హోర్ గారు, ప్రధాని మ్యాక్డొనాల్డు గారలతో యీ విషయమై ఉత్తరప్రత్యుత్తరముల నడిపి, దీనిని సవరింపనిచో నిరాహార దీక్షతో తన ఉజ్వలాదర్శమునకు బలిగా ప్రాణములవిడెదననియు, సరిపడనిచో ఈ 20 తేది దీక్షప్రారంభింతురనియు కృత నిశ్చయము దెలిపిరి. ప్రభుత్వము దీనికి యెముఖత జూపక మహాత్ముని పదలివేయ వలెనని యున్నారు.

ఈలోపల భారతనాయకులందరు తే 19 ది బొంబాయిలో సమావేశమై సమస్యను సమన్వయపరుప జూచుచున్నారు. వచ్చుపలికిన సమ్మతింతురని అంబేడ్కరుగారిప్పుడు కొంత సరళత జూపిరి.

తే 20 ది దేశమందంతట ఉపవాసముల జరుప వలయునని ఆదేశింప బడినది.

అక్రమ సెస్సులు.

న్యాయ సమ్మతములుగావు.

జమీందారు, రయితులవద్ద తనకు చట్టప్రకారము చెందవలసిన రెంటు తప్ప యే పేరుతోగాని, యే మిషతోగాని చట్ట సమ్మతముకాని అధనపు పన్నును వసూలు చేయకూడదు.

అని యెస్టేట్సులాండు ఆక్టు 143-వ సెక్షను ఘోషించుచుండగా వెంకటగిరి సంస్థానమువారు సుమారు 30 సంవత్సరములనుండి "యిక్కొంటాప్పు" అనుపేరుతో కంచెపల్లరి పొరికోట్లపై కొము పర్యాయకు యిక్కొంటాప్పు చెల్లించుచున్నామనే మిషతో వసూలుచేయుచుండు దేవాలయముల సెపమున శివునిపేర (రు 1-కి 0-0-3), కోదండరామస్వామి ఉత్సవం (రు 1-కి 0-0-3) నియమితరులను రయితులవద్దనుండి ప్రతిసంవత్సరము వసూలుచేయుచుండుట యీనాటికైనను అంతరించుట రయితులకు సంతోషకరమైన వార్త. కట్టకడకు వెంకటగిరి తహసీలుదారు మోళ్ళూరు రయితులకు పంపిన నోటీసులో పై పన్నుల వసూలునిలిపితిమని ప్రకటించినారు. ప్రభుత్వమువారు యిప్పటికైనను కనులు తెరచి యీ అక్రమ సెస్సులను అంతరింప జేసినందులకు రయితులు గాఢమైన కృతజ్ఞతకు పాత్రులు. కొలువారు వృత్తియ్యాలు తెలియక గాని మరియే కారణముచేగాని వైవిధ్యమైన పన్నులను వసూలుచేయ ప్రయత్నించు జమీందారుద్యోగుల యెడ జాగరూకతతో ప్రవర్తింపవలెనని మా రైతుసోదరుల హెచ్చరించుచున్నాము.

తిరుపతిపన్ను.

దేవస్థానములకు తిరుపతిచేయుట ధర్మసత్రములను బాగుపరచుట అను నెపముతో యితర జమీందారీలలో వసూలుచేయబడుచుండిన "తిరుపతి పన్ను" అక్రమమైనదని మదరాసు హైకోర్టువారు (18 మదరాసులా జర్నల్ 379-వ పేజీ చూడుడు) తీర్మానించిరి.

మామూలు.

రయితు అనుభవించు భూమికి ప్రతిఫలముగా గాక రయితు భూమితో సంబంధించక రయితు యిష్టముపై ఆధారపడి వసూలు కాబడునట్టి పన్ను కొన్ని సంవత్సరములనుండి వసూలు చేయబడుచుండినను యిట్టి పన్ను యిచ్చెదమని రయితుకు జమీందారుకు మధ్య ఒడంబడిక యున్ననూ అట్టి మామూలుగానీ, ఒడంబడికగాని యెంతమాత్రము చెల్లనేరవు (17 మదరాసు పేజీ 45 చూడుడు.)

"న్యాయవాది."

డిప్టీసూపరెంటు.

వెంకటగిరి రయితుల యాందోళనను అణగ ద్రొక్కుటకై ప్రత్యేకముగ నియమింపబడిన డిప్టీసూపరింటెండెంటు శ్రీ రాజాలు నాయుడుగారు కాలక్రమమున రయితులకు ఆగ్రహకారణమై పోలీసులకు బదిలాయింపబడిరని పాఠకులకిదివరకే తెలిసియుండును. వారికి మారుగ మనజిల్లాకు పంపబడిన శ్రీ రహీమాఖాన్ సాహెబుగారు చాలా సౌజన్యులనియు యథార్థవాదులనియు ప్రజలక్షేమము అచిరకాలములోనే తెలుసుకొనగలవారనియు తెలియుచున్నది. వీరికాలమునకైన వెంకటగిరి రయితులకు రాజాగారి తాశీల్దారులకు దండనాధికార్లకు పరుగణమునకు లా ఆఫీసర్లకు వెంకటగిరి వార్తావహులకు నిజమయిన మనశ్శాంతి చేకూరగలదని నమ్ముచున్నాము.

శ్రీ వెంకటగిరి కుమారరాజాగారు యీసారి మదరాసు శాసనసభకు ప్రజల ఓట్లపై ఆధారపడరని తెలియుచున్నది. యీ వార్త సత్యమయినచో శ్రీవారు వెంకటగిరియందు విశేష కాలము ఉండుట తటస్థించును గాన రాజకార్యములు రయితు కార్యములు, కుమారరాజాగారి చాకచక్యముల వలన చక్కబడునని ఆసించువారము. శ్రీవారు, శ్రీవారికి సంభవమగు యీ విశ్రాంతి కాలము యిదివరకు దేశిరెడ్డి శేషారెడ్డిగారికి వాగ్దత్తముచేసిన వెంకటగిరి రయితుల సెటిల్మెంటు అమలు లోనికి వచ్చునని తలచెదము.

వెంకటగిరికి నెల్లూరికి రయిలు చార్జీలు రయిల్వే కంపెనీవారు యీ నెల మొదలు తేదీనుండి తగ్గించిరి. రయితులపై కేసులు, అధనపు పోలీసు సిబ్బంది, ఉపసంహరించుకొన బడునని వారికి తెలియదు కాబోలు!

తగినశాస్తి?

డాక్టరు లంకా సుందరంగారిని, కొన్నెలకంటి రాఘవయ్యగారిని మోళ్ళూరులో అరెస్టుచేసిన పోలీసు ద్విగులమర్రి గ్రంథాలయములో పెట్లూరు గోవిందరెడ్డిగారిని లాఠీలతో కొట్టిన పోలీసువారిని పోలీసుడిపార్టుమెంటు వారు డిపార్టుమెంటుకేసు చేయించిరని తెలియుచున్నది.

క్రొత్తపోలీసు సూపరెంటు

—:o:—

మనజిల్లాలో పోలీసు సూపరింటెండెంటుగారు నాలుగు మాసములు సెలవుపైని స్వస్థానమగు మలబారువెళ్ళిరి. వారిస్థానమున హాల్యాండోరగారు పోలీసు సూపరింటెండెంటుగా నియమింపబడిరి.

సస్పెన్షనా? సెలవా?

వెంకటగిరి వ్యవహారములలో గతసంవత్సరము నుండి జమీందారుగారి తరపున విశేషముగ పాటుపడినందుకై వెంకటగిరి రెంజరుగారు (ఆరవిదొర) మూడుమాసములు సెలవుమీద పోవలసినట్లు శాసించినదని వెంకటగిరి అమృతవార్తావాహిని వలన తెలియవచ్చుచున్నది.

వర్షఋతువు.

బ్ర. శ్రీ. మొగలి రామకృష్ణసిద్ధాంతి.

పుబ్బకార్తె సెప్టెంబరు నెల 12 తేదియందు ప్రవేశించుచున్నది. ఉత్తరకార్తె 26 సెప్టెంబరులో ప్రవేశించును. ఈ కాలము వర్ష ఋతువులో చేరియున్నది. కాని పుణ్యాహవాచక కాల నిర్ణయ మనుసరించి చైత్రాది అశ్వయుజాంత మాసషట్కము వసంతాది వర్షాంతఋతుత్రయమగును. దీనివలన భాద్రపదాశ్వయుజములు వర్షఋతువగును. భాద్రపద బహుళము మహాలయ పక్షము పితృపక్షము. ఇది దేవాస్తకాలము. "సాయంసంధ్యా పితృప్రహా" కొండతీసుకొనుపారము "వృశ్చికే దర్శనం యాంతి నిరాశాః పితరోగతాః" అనుటవలన వృశ్చిక మాసము గనుక పితృకాలమున్నది. పితృకాలమున అస్తకాల సామీప్యము దిశాభితోకాని మేఘములంత మెండవు, అంతదనుక వర్షఋతువును చెప్పవలసియుండును. అశ్వన బ 30 లు దీపావళి, ఇది అస్తమ

యు చిహ్నము. కనుక భాద్రపద ఆశ్వయుజములను వర్ష ఋతువని చెప్పుట కాధారములున్నవి. గాలికాల మది యొక కాలమున్నది. "కార్తీక భాద్రపదములు చేటలు గాలికిపోవు కాలము" అని ప్రతీతికలదు. అనగ విశేషించి పడమటి గాలికొట్టు కాల మిది యై యున్నది.

మాలపున్నమకు మకుగున వనువని, పడమ రగాలికి ప్రతీతియున్నది. మాలపున్నమ భాద్రపద శుక్ల ౧౫ లు. అంతవరకు మన దేశములో మంచివర్ష ములు కురియుచుండెను. అది మొదలు రెండుమాసములు కార్తీక పూర్ణిమనుండి మరల వానలు కురియుచుం డును. "దానివలననే కార్తీకము కడవానల"ని చె ప్పెదరు. కార్తీక పూర్ణిమతో పూర్ణ మాంత్ర కార్తీకము తెల్పును.

ఆర్ద్రా మఖ్యమలో మరల వానలు విస్తారముండవు. ఉత్తరాపక్షమలోనవే మెండు వానలు. ఉత్తరాస్తె విత్తుల చల్లకమునకు కడపటి ది, "ఉత్తరమూడి ఎత్తురగంప" అనగ విత్తనాల గంపను ఉత్తరలో ఎత్తి, వర్షములేకున్నను భూమి లో విత్తుట అలవాటు. ఆవలవర్షముకల్గి మెల మను. తప్పక నెను వెంటవర్షము కలదని నమ్మకము.

వర్షయోగము.

కన్యంబున తే 26 ది వరకు ఉత్తర కార్తె యున్నది. పై ప్రకారమిది వర్ష ఋతువులో చేరిన మ వానియారంభ కాలమై యున్నది. ఇందులో గురు శని బుధులు సౌమ్య నాడియందు చరించుచు న్న వారలు. కనుక విశేషము ఉమములు గాలి, కొలదిపాటి వర్షము కురియుట కవకాశముకలదు.

శ్లో- కేవసౌకిచ సౌమ్యశ్చ రవిరాహ్యేచ నాడికా
అతిజలం మహావాతం అల్పవృష్టిఫలప్రదం.

భాద్రపద బ ౧౦ లు తే 25-9-32 దికి, ఈ కలాపలకలి 5 దినములలో మంచివర్షము కురి యవచ్చును.

శ్లో- ఏకనాడీసమారూఢౌ చంద్రమాభ్యరతీసుతౌ,
యదితత్ర భవేత్సేవ: కదావికార్యమంబతే

అమ్రప్రాకముకు-వ, గురువులు జలనాడిలో సంచ రించెదను. కుసుమములచంద్రమనోమాగమున్నది.

శ్లో- జలరాశౌ తే చంద్రే జామిత్రే నవపంచమే
అర్కమానుర్భృగుక్షేచ తుర్యాదే కార్యమ
జగత్.

అమ్రప్రారము చంద్రకుజులు కటకమునను, సప్తమమున శనియును యున్నందున నిద్రలకు వర్ష యోగము. కుజసంబంధమంత ప్రతికాలకికాదు. కాని పమములో వరులు ప్రవహింపగల వర్షము రాగలదని అనుమచున్నవాడను.

వెంకటగిరి యెస్టేటుముచ్చట్లు.

ఈమధ్య వెంకటగిరిలో మంగలివాండ్లకు ప నెక్కువైంది. కీపెండింది మెంటులో మారిన తెల్ల వెంట్రుకలున్న వారినంతా యిండ్లకు పంపుతున్నార ట అందుకోసరం రాత్రిలకు రాత్రికే మంగళ్ళ వారిబడి అరంగుళంలోను నుంచే తెల్లవెంట్రుకలం

***

వెంకటగిరి రైతుల దానిసత్వము.

మహారాజశ్రీ మోపూరుగారి
మునుసబ్ గారికి:—

అలూరుపాడు ఖండం పాలెస్తు గాడ్లు దుర్యోధనుల వీరాస్వామి వ్రాయునది.

రేపు పదయారు శ్రీ శ్రీ మహా రాజకుమార్ బహద్దర్ (రాజాగారి రెండవ కుమారులు) వారు యీతలకి ంచి పరవతోలి చుటకు దయచేయుచున్నా రు. గాన సదరుపరన తోంటకు మీ యిలాకా గ్రామాల రైతులను పరవ కు పిలుచుకొని రేపుఉదయం 7 గంట లకు సిద్ధారుపాటిచెరువు వద్దకు పిలుచు కొని రావలసినట్లు శ్రీ శ్రీ వారి సెలవు గనుక తెలుపడమైనది.

(సం) దు. వీరాస్వామి.

14-9-1932. అ-పా-గాడ్లు.

***

తా కూడ వెయకుతున్నారట. అట్లాపూడ వెలికించవలం దున సమర్ధులును, విద్యాధికులునునైన సీతాపతిరావు గార్ని యింటికిదయచేయుచున్నారట. పోను లంచా లతీసుకోని ఉద్యోగులుండడం వల్ల తిక్కసమా ర్కంతా తలగొట్టినట్లుండదు? భోగంవారి బజారు లో పతివ్రతలనుంచుతా?

* * *

ఐతే తలవృద్ధువు అసిస్టెంటు దివానుగారి నె ట్లావుంనారయ్యా అంటె వార్ని నిలిపితే కొమారుడు కూడా నిలస్తానన్నాడట. కొమారుడు నిలిస్తే రైతు లకు ఆరెస్టువారంట్లు తెచ్చే సలహా యెవరిస్తారా యని ఆకథమానేసినారట.

* * *

యేదిఏమీనా మా వారిపద్ధతి లోకానికే విచిత్రం గా నేవుంటుంది; రిటైర్మెంటు జాబితా చదివితే నవ్వొస్తుంది వినండి, నిలిపిందెవరినంటే: నెంబరు ౧౮ వ, దివానుగారి యిల్లుపూడ్చే మనిషి' జీతము 1-12-4. నెంబరు ౧౬, కొరవారిసత్రంలో స్వీపరు జీతము 0-12-0 లు, నెంబరు ౧౯: అన్నదమ్ము లకు అనునెలలకు పన్నెండు రూపాయల జీతగాం డ్లు నలుగురు. వీళ్ళతోనా సంస్థానం ఖర్చులు తగ్గిం చేది? వేలకువేలు, లక్షలకులక్షలు పెరిగేఖర్చులు పె రిగినట్లెవుంటే ఈలాంటి ఖర్చులు యెన్నితగ్గిస్తే మె య్యిరూపాయలౌతుంది.

* * *

మా దివానుగారి సెక్రెటరీలో ఉత్తరాది బ్రహ్మ ణాయవారి ఉద్యోగ దరఖాస్తులు కట్టలుకట్టలుగా వున్నవట. అందుకోసరం తెల్లవెంట్రుకలు కనపడ్డ వారినంతా వూడదెయకుతారని భయపడుచున్నారు. జమీందారీయేరియాలో చదువుకున్నవారికి ముందు ఉద్యోగాలిచ్చి తర్వాత ఈజిల్లావారికిచ్చి ఆటుపై న ఉత్తరాదివారిని మాస్తే బాగుంటుంది. నైజాము లో "ముల్కీ సర్టిఫికేటు" (ఆదేశంలో పుట్టినట్టు సర్టిఫికెటు) వుంటేనేగాని ఉద్యోగమివ్వరు. యిప్పు డు నైజాముగారి ఉస్మానియా యూనివర్శిటీ కాలే జిలో చదివినవారికితప్ప యితరులకు ఉద్యోగాలివ్వ టంలేదు. అభిమానముంటె అన్ని జరుగవచ్చు. నెల్లూరు జిల్లాబోర్డులోపంచాయతీ ఆఫీసరు ఉద్యోగం ఈజిల్లా వారికే యివ్వాలిసిందని తీర్మానిస్తే ఆతీర్మానాన్ని కాలదన్ని కు మా ర రా జా గా రు పరాయిజిల్లా వారికిచ్చినప్పుడు దివానుగారు మాత్రము కొత్త పంథా అవలంబిస్తారా?

* * *

నగరి పిల్లకాయలని వెలమదొరల సంస్థానాల లో దాసీబిడ్డలు తండోపతండాలుంటారు. వీరిలో ఆడపిల్లలకు పెండ్లిండ్లు చేయరు. వ్యభిచారములోనే కాలం గడపాలని దొరల ఉద్దేశ్యము. వెంకటగిరిలో రెండేళ్ళక్రిందట యిద్దరుదాసీపుత్రికలకు వివాహ ముజరిగింది. అదివిని జమీందారుగారు మండిపడి పెండ్లికిపోయినవారికంతా ఉద్యోగాలు వూడవెరి కారు. ఆసంతానం వెంకటగిరిలో తండోపతండాలు న్నారు. యీదాసీపుత్రికలు పరాయిదేశాల్లోంచి భాగ్యవంతులైన పురుషుల్ని దిగుమతిచేసుంటారు. వీరికి సంస్థానమువారు భోంచేసిన ఎంగిలి మెతుకులు వెదజల్లుతారు. పాపం ఈ ఆచారంతప్పించలేక వేం కట్రమైనా యీ యెంగిలిమాటికి ఆశిస్తారు. కాలంమా రినప్పుడు యీపద్ధతిపాటించడం యెస్టేటువారి కీర్తికి కళంకదాయకంగా వుంటుంది. అయోంగిలి మాటికిం తె భత్యాలిచ్చె పద్ధతి మారిస్తే రాబోయే చరిత్రా రులైనా మంచి అక్షరాలు రాస్తారు.

ఎస్టేట్సు ల్యాండుయాక్టు సవరణ బిల్లు-సెలక్టు కమిటీవారి వింత చర్యలు.

ప్రజాప్రతినిధులులేని సెలక్టు కమిటీ నివేదికను ప్రజాభిప్రాయమని పరిగణింపని విధ [illegible].

రైతుసంఘ మునుస్వామినాయుడుగారి ఉదాసీనత.

సెలక్టు కమిటీ జమీందార్లకు లొంగిపోయినది.

1908 సంవత్సరములో శాసనము చేయబడిన యాక్టు అసంపూర్ణముగా నున్నదనియు దానిని సవరించవలయుననియు పెద్దలందరి అభిప్రాయమై యున్నది. ప్రభుత్వమువారు 1914 మొదలు యిదిగో అదిగో యనుచు కాలయాపన చేసిరి. ఈ మధ్యకాలములో ఒకటికి రెండు సెలక్టు కమిటీలువేసి వారు బిల్లును తయారుచేసి ప్రభుత్వము వారికి పంపిరి. [illegible] ప్రజలు [illegible] చేసినప్పటికి ప్రభుత్వమువారు జమీందారీ రైతులకు [illegible] ఈ కౌన్సిలులో ప్రవేశపెట్టిరి. [illegible] అభిప్రాయము వ్యతిరేకముగా నున్ననూ ప్రభుత్వమువారు సరకుగొనక బిల్లు ప్రవేశపెట్టి [illegible] సెలక్టు కమిటీకి పంపబడెను.

రైతులయొక్క [illegible].

సెలక్టు కమిటీ నియమించుటలో రైతులకు చాలా అన్యాయము జరిగినది. జమీందారులను, వారిపక్షమున వారిని ఎక్కువమందిని వేసిరి. రైతుల కొరకు పోరాడ గలవారు ఒకరిద్దరి కంటె యెక్కువ లేరు. (8) [illegible] కమిటీలో [illegible] జమీందారులు [illegible] తిరస్కరింపబడినట్లు తెలియుచున్నది. [illegible] రామదాసు పంతులువారిని నైనను వేయవలసినదిగా కొందరు కోరియుండిరి. అదియు నిరాకరింపబడెను.

ఈ కమిటీని కొన్నాళ్ళు వారి [illegible] ఏర్పరచుకొన్నారని తెలియుచున్నది. [illegible] పక్షమువారిగా జమీందారు పక్షమువారు [illegible] వ్యతిరేకముగ [illegible] జమీందారులుగారు; యిక నెవ్వరు ఈ కమిటీని అడ్డగింపగలరు?

మునుస్వామినాయుడుగారి మౌనవ్రతము.

ఈ కమిటీవారికి జూలై తే 8 దికి [illegible] వెలువడియుండెను. ఈ రహస్య [illegible] తెలియుటకు [illegible]. తెలిసి [illegible] రైతు సంఘమువారు ఉదాసీనులై యుండిరి. రైతులకొరకు పాటుపడగల [illegible] మునిస్వామి నాయుడుగారు [illegible] రైతుసంఘమువారి [illegible] కిచ్చినవారు కారు. [illegible] రైతుల పక్షమున సెలక్టు కమిటీకి రాలేదు. [illegible] రైతుల పక్షమున పోరాడగలవారు [illegible]. [illegible] నడుపలేరు.

సెలక్టు కమిటీవారు తే 15-7-32 ది మద్రాసులో సమావేశమైరి. అందు శ్రీ మునుస్వామినాయుడుగారు, [illegible] గారు గాని హాజరుకాలేదు. ఆ [illegible] జరిగిన [illegible] ముఖ్యమైన ప్రశ్నలు రైతులకు ప్రతి [illegible] తిరస్కరింపబడినట్లు తెలియుచున్నది. [illegible] సెలక్టు కమిటీ సభ్యు

లను నెల్లూరులో జమీందారీ రైతుసంఘ ప్రతినిధులు దర్శించగా బిల్లు ప్రస్తుతము రాదని మునిస్వామి నాయుడు గారు చెప్పినారనియు, [illegible] ఉదాసీనంగా ఉన్నారని తెలియవచ్చినారు. దీని నుండి రహస్యమేమిటో?

రైతులకు కేవలము వ్యతిరేకము.

బిల్లు సెలక్టు కమిటీలో చాలాభాగం [illegible] రైతుల ప్రయోజనములు కొట్టివేయుచు శాసనసభకు యీ బిల్లు రావచ్చును. ఇప్పటికి తీర్మానించబడిన వానిలో చాలాభాగము రైతులకు వ్యతిరేకంగానే తీర్మానించబడినట్లు తెలియుచున్నది. రైతుల భూమి విషయములో చాలా అన్యాయము జరిగినట్లు తెలియుచున్నది. ఎవరు రైతు ప్రశ్నకు సమాధానమేది? ఉన్న వారిలో పోరాడగలవారికి యీ గొడవే అక్కరలేదు. ఒకరిద్దరు పోరుపెట్టినను బలములేనప్పుడు యేమిచేయగలరు? ఒక ప్రక్క శాసనసభ్యుడు జమీందారుకే వోటువేసెనట! యిట్టిపరిస్థితులలో రైతులకు క్షేమము కలుగునని ఆశించుట కల్ల. శాసనసభలో 12 సీట్లు [illegible] జమీందార్ల అభిప్రాయము లు. కాని రైతుల ప్రతినిధులమని జమీందార్లు శాసనసభలో కూర్చున్నప్పుడు రైతులకు [illegible]. "పులిపాలన్నకు మేకుతుందా?" [illegible] రైతులు [illegible] సభలకేగి తమ అభిప్రాయములను ప్రభుత్వమువారికి తెలిపి [illegible] శాసనసభల [illegible] న్యాయము కలుగదు. గాన రైతులు తెల్లరు వోటునే [illegible].

నచ్చకపోతే నేనేమి చేసేది?

—:0:—

ప్రహ్లాద నాటక ప్రదర్శనము.

—(0)—

సుమతి (అభినవ సుమతి కాదు సుమండీ) రంగం మీద ఎప్పుడూ ఘనకార్యం చేసేందుకు ఏదో కాచుకుని వుంటుంది. కాబట్టి మొన్న ప్రహ్లాద నాటకము చూచినా యెవరైనా చెప్పిన గాల్లో సత్యకద్దుతో వెలసిన అవసరం లేదు. మొదటనే ఒక చిన్న నాందీ—నాటకము అద్భుతంగా వేసింది అయినా మునుపటి కొత్త కావలసినవి లేదు. ఈ అయోమయం యేదో మంచిగా వుంటేనో? చిత్తూరు ప్రహ్లాదుడు!

* * *

అనుకరణలో తెలుగువారు ప్రవీణులే కాదు. హిరణ్యకశిపుని వేషధారులు రాఘవాచారి దగ్గర అడుగుతుంటా చేసారు— నారదుని పాటలు గాత్రసౌష్ఠవం కంచెవేసినారు. రెండూ చేతులు మారడంలో తెలిసినది. రాయప్రోలు వారంటే కమ్మటి పాటకు సదా పోతాం, అదిలేకుంటే దేనికి పనికిరాని కనకేం! వయోపరిణామంచేత గానమాధుర్యం తగ్గిపోతున్నా సంతోషిస్తాం. ఇక నారదుడు ధర్మశాల పాటలు పాడిన క్యాంపెయిను తగిన క్వాలిటీ—అంటే మాధుర్యం కనబడటంలేదు. విష్ణువు పాడిన నారదుడు చిందులు త్రొక్కటం భజనమందిరంలో అలవడ్డ పారవశ్యపు పొంగేమో! లీలావతి సింగారము ఏమీ బాగాలేదు; నెత్తికి కట్టుకొనిన జాలర లెట్టినానే ఉప్పరాపిడ మట్టి మారినట్లుండింది. మొదటి నుంచి చివరవరకు నాటకానికి రక్తిలేదు.

* * *

ఇక చిత్తూరు ప్రహ్లాదుడికి జోహారులు! ఆ పాత్ర వేసిన సుబ్రహ్మణ్యం గారికి అభినందనాలు. నాటకంలో ప్రహ్లాదుడి గురువు వెంకటరత్నంగారినిగూడా మరచిపోవద్దు. చిత్తూరు అబ్బాయిది కాంతివెల్లువలో మునిగిన ముఖము—ముఖానికి తగిన భావప్రదర్శనం— తీటైన పల్లె మెరుగు ఇచ్చిన పాత్రలను గురించిన హావభావ—అభినయ మనిపించినది మరవలేము. హా! చాలా బాగుండినాయి. నాటకాన్ని పాటకచ్చేరి చేయడం మాకిష్టములేకున్నా మొన్న మొదటి తరగతిగా చేశాడు పిల్లవాడు.

* * *

మనస్సు వ్యాకులమై యుండినా నైతె నిమ్మకంగా వచ్చినవారి పనిచేసి పంపటం విష్ణువుకు నొప్పి కష్టమైనట్లున్నది. మొన్న నాటకంలో కేవలం ఒక్కతో కలుపుకొన్నారు. నారదుని అమెరికా సినిమాకిందా పనికి రాకపోయింది. ఏదో గాత్రం ఆయన గాను అలవాటు ప్రకారం అట్లానే పంతంతో నడిచారు. [illegible] ఆయిపోయి, కళ్ళు మూసికొని హుందాగా పాటలో చెప్పి వచ్చారు.

* * *

చిన్నప్పటినుంచి నారదుడి వేషాన్ని గార్బి చారు పండితులు; కృష్ణుడి మీ పాటలు గాత్ర లేక పెద్దలు దీనిని కూడా అలోయిటో తెలుసుకొనలేకపోయి ఉండాలి. కేవలం మన్నగా కొత్త పంగిరి తలను కుదురుకొని చేయవచ్చా? లేక కొంగజాల మట్టలు కట్టుకొని పోవడానికి వేషం వేసుకొన్నారు మొక్కుబడియా? లేకుంటే మేనగ పోలికలలో నారదునికి మీసాలే మొలువలేదా? జుట్టంటే గడ్డం మీసం వుండటం భావ్యం. లేకుంటే సినిమాల నారదుడి మాదిరి కొంత మాదిరి నిలుపుకొనిన పిలకవుండడం అసహ్యమైన ఔచిత్యం— పెద్దలు ఎట్లు తేల్చినా సంతోషమే!

* * *

ఇక నాడు జరిగిన గలభా సంగతి—బాగుంటుందని డబ్బిచ్చి వచ్చినవారు బాగాలేకపోతే అల్లరి చేయడం సహజమే! కాని అటువాలా నాటకుగా, పెదమనిషితరహాగా వుండాలి. కొన్ని పిత్తులవారికి పాదరక్ష ప్రయోగమైననాడు కూడా గలభా నిమ్మకంగా జరిగి పోయింది. పనిచేస్తే ప్రేక్షకులు ఏమీ అనకుండా వుండాలి— ఇది గలభాకు పోతారన్నా మని 144 తో పోలీసువారు నైబడవనుకుంటా—ఇంతకూ ఇదివున్న సంగతి.

* * *

మనవారిని సద్భావంతోనే విమర్శించా లేవంటే ప్రయోజనం లేదు— మన్నించాల.

—నాగరికుడు.

---

* * *

వెంకటగిరి హైస్కూలులో స్కూలు ఫైనలు విద్యార్థులు 18 కి 6 మందిప్యాసైనారు. ఇంత అధ్వాన్నము దే హైస్కూలులో లేదు. ఉపాధ్యాయులు యస్టేటుకాపజీయంలో పాల్గొనడం వల్లనే విద్యార్థులకు అనాదరణ కలుగుతున్నది. ఇకముందు స్కూలు ఫైనలు విద్యార్థులే అంతరాన మాతా కమోయా హైస్కూలులోనని భయమేస్తుంది.

ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ బిల్లు సెలెక్టు కమిటీ సభ్యులు.

---

1. శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారు.
2. ,, ప్రధానమంత్రి మునిస్వామి నాయుడుగారు.
3. ,, బొబ్బిలి రాజాగారు.
4. ,, వెంకటగిరి కుమార రాజాగారు.
5. ,, కుమారిమంగలం జమీందారు- జాష్టరు సుబ్బరాయన్ గారు.
6. ,, ఖాన్ బ॥ యూహ్యాలిసాహెబ్, గారు.
7. ,, పర్లాకిమిడీ రాజాగారు.
8. ,, దివాన్ బ॥ మెంబరు క్యాంబెల్ గారు.
9. ,, సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు.
10. ,, సి. సింహాచలముగారు.
11. ,, కె. ఆర్. వెంకటా్రమయ్యర్, గారు.
12. ,, సి. యస్. రత్నసభాపతి మొదలియార్ గారు.
13. ,, ఎ. రంగనాధ మొదలియార్ గారు.
14. ,, యం. ఎ. మాణిక్యవేలు నాయకర్ గారు.

వెంకటగిరి రాజాగారి మీద దావా.

పేటు మహారాజాగారి తమ్ములు రాజా వేణుగోపాల కృష్ణయాచేంద్రుల వారి కుమారులు శ్రీ రాజా రాజేశ్వరరావు, రాజా మహేశ్వరరావుగార్లు వెంకటగిరి ఎస్టేటు మీద తమకు యివ్వవలసిన అలవెన్సు కుగాను రు 150, 000 లకు నెల్లూరు సబ్ కోర్టులో తే 4—7—1932 దిన దావా వేసిరి.

ముద్రాపకుడు సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకటా్రమానాయుడు, జమీందారీరైతు ముద్రాక్షరశాల, గాంధిపేట్ నెల్లూరు.

Reg. No. M. 2580 [illegible]



జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు.

సంపుటము ౨ | శనివారము [illegible] | నెల్లూరు | సంచిక ౨

రామ ! శిస్తువసూలుకు, అరెస్టువారంటులా?

మా వెంకటగిరి యెస్టేటువారి పద్ధతులు నానాటికి కృశిమించుచున్నవి. క్రమముగా శిస్తువసూలుకాని పద్దులకు దావాచేయుటయు ప్రతివాదులకు నోటీసులు జారీగాకనే డిక్రీలు పొందుటయు తిరిగివచ్చినప్పుడు డిక్రీలు వసూలుచేయుటను వృద్ధోత్సాహముతోగాక రైతులను అవమానపరచవలెననెడి దురుద్దేశ్యముతో రైతులకు అరెస్టువారంటులు పెట్టుటయు జరుగుట చూచుచున్నారము. లేటు మహారాజాగారి కాలము శిస్తుకట్టలేని రైతువద్ద ప్రోనోటు వ్రాయించుకొని క్రమముగా వసూలుచేయుటకద్దు. అరెస్టువారంటులన్న సంగతి ఆకాలములో లేదు.

నేడు ఓట్ల జాతరలో ఈ బాధమరింత మిక్కుటమైనది. యే రైతు తనకుగాని తన యిలాకావల్లకుక్కకుగాని ఓటివ్వడో వానిమీదంత యీ దారుణాస్త్రము ప్రయోగింపబడుచున్నది. ఈఓట్లబాధ, గాడిక్రింద పందికొక్కు పోషణకుగా ఉపయోగపడుచున్నది. పోలూరుడివిజన్ మీద యీ అస్త్రముల నూడ దెబ్బకొట్టుటకు స్పెషల్ గా ఒకఆఫీసరును నియోగించిరట! వారు తాలూకాలపైబడి యేమాత్రము కనికరముజూపక అరెస్టువారంటుల పెట్టుమని సలహానిచ్చుచున్నారట. ప్రస్తుత యీకథంతా ఓట్లతిరునాళ్ళకు సంబంధించినదని తెలియుచున్నది. ముందు ప్రత్యేకమామ్లతువెళ్ళి అరెస్టువారంటులు సిద్ధపెట్టుటయు, వెనువెంట జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారును, మైన్ ప్రెసిడెంటుగారును నాయుడుపేట, సూళూరుపేటలలో మకాములేసి గుసగుసలు జరుపుటయు చూడ రాబోవు క్రొత్త సంస్కరణలకు నాందిబాటలు కొట్టుచున్నారా? యని యూహింపవలసియున్నది.

ముప్పది గ్రామములకు సాగుదలనిచ్చు నెరికాల్వ, కోటపోలూరు గ్రామ చెర్వు మొదలగునవి 50 సం-గా రిపేరులేక పోవుటయు, నీటి వసతులు సరిగాలేనందున పంటలు కొన్నేండ్లు [illegible] గుటయు, ఓట్లనా సంవత్సరము రిమిషనులు యివ్వక పోవుటయు, పై కారణములచేత సరిగా రైతుసిస్తు కట్టజాలకపోవుటచే దావాలుచేసి డిక్రీలుపొందుటయు, డిక్రీలపైనను క్రమముగా స్థిరాస్తిపై వసూలుపరుపక అరెస్టువారంటుల పెట్టుటయు ఇదంతయు రాబోవుకాలపు మార్పు సూచనలా యని భయమేస్తున్నది.

మొన్నటి వెంకటగిరి పోరాటములో పనిచేసిన వారిమీద గూడ యీదారుణాస్త్రముల నుపయోగించవలెనని హుకుముట! ఒకవంక రాజీ ప్రయత్నములు మరొకవంక లాఠీదెబ్బలు! దీనినెట్లు సమర్థించుటో కాలమే నిరూపించవలెను.

60 సం-లు దాటిన వృద్ధుడు చావలపల్లి రామయ్యఅనువారిని అరెస్టువారంటుపై పట్టుకొని జైలుకు పంపినపుడు అతడు వదలిన కన్నీళ్ళు ఇట్టి నిరంకుశ పద్ధతుల రూపుమాపునాక. యిప్పింటిలో మంది యీ బాధ అనుభవించుచున్నారు. కాని మా ప్రార్థనయేమనగా:— తమకు దుష్టసలహాలనిచ్చు ఉద్యోగులనెందరినైనను సంపాదింపవచ్చునుగాని, జమీందారుగారిని సర్వసంపదల తులతూగు రైతుబిడ్డల పొట్టకొట్టుకొన్న కాలిక్రిందకొచ్చిన మరి మొనర్చినట్లుండునియు, తీక్ష్ణదృష్టితో ఆలోచించిన రైతుకు చేయు చెరుపెల్లను ఆత్మనాశన హేతువనియు, కన్నబిడ్డలవలె జూడవలసిన రైతులను గోడుగోడనిపించుట యెస్టేటువారికి తగనిపనియనియు, విరోధులపై చూపవలసిన బలప్రదర్శనము కనికరింపవలసిన తన రైతులపై చూపవలదనియు మనవి చేయుచున్నాను. ఈ విషయమున సుమతిపద్యమును జ్ఞప్తికి దెచ్చి విరమించుచున్నాను.

"దగ్గఱ కొండెము చెప్పెడు ప్రగ్గడ పలుకులకు రాజు ప్రియుడై మరి తా నెగ్గు ప్రజకాచరించుట బొగ్గులకై కల్పతరువు బొడచుట సుమతీ!"

యెస్టేటు శ్రేయోభిలాషి

బాధలు—జవాబులు.

ధాన్యపుశిస్తు బాధలు.

అయ్యా!

మేము వెంకటగిరి డివిజన్లో ధాన్యపుశిస్తు చెల్లించు 24 గ్రామస్థులము. 10 సం-క్రిందట వెంకటగిరి యెస్టేటువారివారు కమిటీవల్లనూ (ధాన్యముశిస్తు, రొక్కముకు మార్చుటకు) నూటికి 8 వసూల్లోనూ చెల్లించుకుంటిమి. యెస్టేటువారితో పోరాడలేక మాకెక్కువ బలవంతముతో రాజీపడినాము. ఇంత న్యాయసమ్మతమైనప్పటికిని రొక్కశిస్తుకు మార్చకనే ఎకరము 1 కి 1 తూము 1/2 తూముకు అక్కడి ధాన్యపుకేటులోనే రాజీ పడ్డాము.

ఇటీవల 1336 ఫసలీలో జోక్యమువల్ల మాగ్రామములు మైనము మైళ్ళపడిపోయినవి. రివిజన్ కోరినాము, యెస్టేటు అధికారులు ఆధిక్యం చేసినారు. కాని ఆమొత్తములకు ప్రామిసరీనోట్లు వ్రాసియిస్తే తర్వాత తోసివేస్తామన్నారు. అట్లనే మేము ప్రామిసరీనోట్లు వ్రాసియిచ్చినాము. తర్వాత అనుగా వెంకటగిరిరాజాగారి రద్దుపరముకొని అప్పు వసూల్చేసిన రేటు ప్రకారము వసూలుచేయుటకొనుటకు వచ్చుకొన్నగాని నూక్తముజరా యిచ్చుటకు వీలులేదన్నారు. వారి నిర్బంధముపరిణామాలకు అట్లనే ఒప్పుకొన్నాము. వెనకట 4 ఫసలీలకు రాజీలోతగ్గించిన ధాన్యముకూడ వసూలుపరచుకొన్నారు. కొన్నిగ్రామస్థుల ప్రామిసరీనోట్లుకూడ దావాలు వేసి డిక్రీలుపొందియున్నారు. రాజీకి వ్యతిరేకముగా వసూలుచేసిన ధాన్యము యిప్పటికి వారివద్దనే కలదు, ఫైసలువారు. యిట్లు నిర్బంధముగా ఒప్పించుకొనినగూడ, వ్రాయించుకొన్న ప్రామిసరీనోట్లు వాపసుయివ్వలేదు. 1336 ఫసలీ సుక్తముజరా యివ్వనూలేదు. ప్రామిసరీనోట్లను బట్టి చేసిన డిక్రీలు రద్దుపరచనూలేదు. ఈవిషయములన్ని పరిష్కరించవలెనని జమీందారుగారికి చెప్పుకొన్నాము. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేయుచున్నారు. ఎన్నిదినములు వెంకటగిరిలో పడియున్నను మా స్థితిగతులు విచారించు దిక్కులేదు. ధాన్యపుశేట్లునయున్నందువలన మాబాధ చెప్పనలవిగాదు. నీటివసతులు లేనందువలన పంటలు సరిగా పండుటలేదు. అకారణముగ ధాన్యపుకేట్లు సరిగా చెల్లించజాలకున్నాము. చెల్లించలేని ధాన్యమునకు కాలక్రియ ధరలుగాక హెచ్చుధరల ప్రకారము క్రిందంగట్టి నావాకేస్తారు. మాకు పండేధాన్యము పుట్టి 1 కి రు 40 ల కంటె మించి యుండదు. పుట్టి 1 కి రు 80 లు క్రిందంగట్టి నావాకేసి డిక్రీలుపొందెదరు.

యిట్లు పొందిన డిక్రీలు అనంతరంగా వున్నవి. ఈ డిక్రీలకు రైతులక్కు ఆశ్రమవారంటుల మైనము పెట్టి రైతులు సర్వనిధుల బాధపెట్టుచున్నారు. రైతులు దినదినము దరిద్రులై పోతున్నారు.

కాబట్టి యీబాధలు తప్పించుకొనుటకు ఉపాయ మేదైనా యున్నదో దయచేసి తెలిపెదరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు.
ఒక రైతు.

జవాబు:—

రైతులకుగల యిబ్బందులు చెప్పకొన్నారో తాము చెప్పుటకు సిద్ధముగా మున్నామని మీరు, రైతులు తమకు చెప్పకొనుట లేదనియు యెస్టేటువారు పలుమారు చెప్పుచున్నారు. కాబట్టి మీకుగల కష్టములన్నియు అన్నిటిని పోస్టులో రిజష్టరు ద్వారా మహారాజాగారికి పంపుకోవలెను. మరియొక అర్జీని తీసుకొని గ్రామమునకు 4 గురు చొప్పున కీవలను తోడుకొని మహారాజాగారి యొద్దకును, 2-వ రాజకుమారులవారి యొద్దకును, దివానుగారి యొద్దకును పోయి చెప్పుకొనవలసినది. ఆ యర్జీయొక్క నకలును, కలెక్టరువారికి నైతము రిజిష్టరు పోస్టుద్వారా పంపవలసినది. అట్లు చేసినచో తప్పక జమీందారుగారు మీ విషయమును పరిష్కరింతురు. అట్లు పరిష్కరించని యెడల తిరుగా మాకువ్రాసిన తగు సలహాల నిత్తుము.

జమీందార్లు

పూర్వనిరంకుశ కూరత్వాల

మానితే బాగుంటుంది!

ఒక న్యాయమూర్తి తీర్పు-

అయోధ్యా ప్రాంతమున ఒక జమీందారు వ్యభిచారదోషమున ఒక స్త్రీని చావమోదించినాడు. ఈదెబ్బలకు నెందు తాళలేకగాయపడిన ఆమె పని గర్భముపోయినది. స్త్రీ దావాచేసినది. న్యాయమూర్తి జమీందారుని దోషిగా నిర్ణయించి శిక్షవిధించుచు ‹‹ఈ జమీందారులకు నైన మారినకాలమును కన్నెత్తి చూడనంతేలు. పూర్వమునవలె కసాయిబాధలు కామకొన్న పనువులవలె ప్రజలను హింసించిన నేరం శిక్షను తప్పించుకొనజాలరు. దీని మీద ఎంత కఠినశిక్షగా నిర్ణయించినా అంతమేలు లేదన్న నిష్పక్షపాత నూనములకు పాలకులను’’—అనెను.

ఈ మహావాక్యముల నుండి మనవారందరు గుణపాఠముల నేర్చుకొనిన గౌరవము!

బెంగాలులో ఎస్టేట్లనీలములు

14,202 ఎస్టేట్లు శిస్తు బాకీబడినవి

1928-29 సం-రములో 16 వేల ఎస్టేట్లు శిస్తులు బాకీపడెను. 1929-30 సంవత్సరములలో 14, 202 ఎస్టేట్లు శిస్తులు బాకీపడెను. శిస్తుబాకీపడిన ఎస్టేట్లలో నూటికి 9 వంతున మాత్రమే యిరవదవ వేలమువేయబడెను. అనేకంతున 1929-30 సంవత్సరము శిస్తుబాకీపడిన ఎస్టేట్లలోకూడ వేలము కాగలవు.

కొన్నియెస్టేట్లకు బాకీలు పూర్తిగా రద్దుచేయబడవచ్చును.

చిట్టగాంగు జిల్లాలో మాత్రము బాకీపడిన ఎస్టేట్లలో ఎక్కువభాగము అమ్మబడెను.

బోగ్రాజిల్లాలో గత సంవత్సరము 200 ఎస్టేట్లు మాత్రమే శిస్తుబాకీపడెను. అందులో 12 ఎస్టేట్లు మాత్రమే వేలము వేయబడెను.

తిర్హాటు జిల్లాలో 1186 ఎస్టేట్లు బాకీపడగా 34 వేలము వేయబడెను.

ఢక్కా జిల్లాలో 1206 ఎస్టేట్లలో 114 వేలము వేయబడెను. పాట్నాలో 339 ఎస్టేట్లకు 22 మాత్రము వేలము వేయబడెను.

కల్లూరుపాడు—పెద్దపులి ప్రవేశము.

వెంకటగిరి డివిజన్ కల్లూరుపాడు గ్రామ సమీపమున నూతన చెరువు క్రిందనే, దత్తానగిరం క్రిందియను ప్రదేశమున పెద్దపులి సంచరించుచు ఆ గ్రామ రైతు వాదిపేటి పెంచలురెడ్డి ఆవుపసువుల 3 టిని హతముచేసినది. గ్రామస్థుల తుపాకులు గిన్నిమోటువారు లాగుకొన్నందున నిస్సహాయులైయున్నారు. గ్రామ సమీపములో షికారి కంచెలుంచుట ఎప్పటికైనను ఉపాయమే!

ఒక విలేఖరి.

వెంకటగిరి సంస్థాన పాలన కళాశాల పాలన ఒకటే!

(0)

నూతన భవన నిర్మాణావశ్యకత.

[వెం. రా. కళాశాలకు సంబంధించిన విషయములనుగురించి మావిలేఖరి వ్రాయు వ్యాసములలో నిది మొదటిది. పాఠక మహాశయులు ఉదార మనస్కులై మా పత్రికలో ఇక రానున్న వ్యాసములను గూడ చదువుదురు గాక యని ప్రార్థన. సంపాదకుడు.]

బ్రాంచిస్కూలు భవనము.

బజారులోనుండిన బ్రాంచిస్కూలు భవనము 1921 సెప్టెంబరుమాసమున కూలిపోయినది. నాలుగైదుమాసములు కమిటీ సభ్యులు నిద్రయందును వాదశక్తితో చలించక గడపిరి. ఇంతలో వేసవికాలపు సెలవులు వచ్చినవి. సెలవులలో మరమ్మతు చేయవచ్చుననియు, కావలసినంత కాలమున్నదనియు యూహించి ఎల్లరు మిన్నకుండిరి. ఏదరమ్మతు జరుగకయే జూన్ మాసములు కూడ గడచిపోయెను. జూలై 1 వ తేదిన భవనమేదియు లేకపోవుట సంభవించుటచే బ్రాంచిస్కూలు బాలురకుగూడ ముత్యాలు రత్నాల మండపు తమ స్వంత ప్రాక భవనములలో సమావేశపరచుటకు నిశ్చయించుకొనిరి. బ్రాంచి స్కూలు బాలుర 7 గంటలనుండి 10 గంటలవరకు భవనములోనుండునట్లు, కాలేజి హైస్కూలు బాలుర 10-30 గంటలనుండి 4-30 గంటలవరకు నుండునట్లును ఏర్పాటు గావించుకొనిరి. 1920 సంవత్సరమునకు మునుపు అనగా కళాశాల సృష్టిలోనికి రాకపూర్వము ఈ స్వంతభవనములలో ఒకటవ స్కూలుమాత్రము అనగా 4. 5. 6. ఫారములు మాత్రమే సమావేశ మవుచుండినవి. ఇప్పుడు అదే భవనములలో హైస్కూలుగాక కాలేజిని బ్రాంచి స్కూలును గూడ ఇటికించిరి.

ఇక బ్రాంచిస్కూలు విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆలోచింతము. 5 గంటలచదువు మూడుగంటల చదువైనది. ఏలన పీరీయుడు ముప్పది నిమిషములనే. గంటకొట్టినతరువాతనుపాధ్యాయుడు తరగతికివచ్చుటలోను అటెండెన్సు వేయుటలోను, బాలురిప్పులను సవరించుటలోను, పదినిమిషములు కనిసముపోవును. కావున పీరియడు 20 నిమిషములనిగా లెక్కకుమున్నది. పాఠమునారంభించినట్లైన, ప్రసంగమధ్యమున దానిని ముగింపకయే ఉపాధ్యాయుడు వెళ్ళిపోవుట తటస్థించినది. ఇక ఆ 20 నిమిషములలో ప్రధానోపాధ్యాయుని ప్రకటనలు ఒకప్పుడు వాగ్రూపముగను, ఒకప్పుడు లిఖితరూపముగను పలుమారు వచ్చుచు బాలురకు ఆహ్లాదమును జనింపజేయుచుండును. ఇటీవలివిన తర్వాత బాలురు మధ్యాహ్న సాయంత్రములు ఎండలోనేమి వానలోనేమి వీధ్యల వీధిగా తిరుగుటలో నిపుణులగుచున్నారు. బాలురిట్లుండిననేకాని, పాశ్చాత్యులకంటె ఉత్తరదక్షిణ ధ్రువములను కనిపెట్టుట, ప్రపంచము చుట్టుతిరిగి విమాన యానముచేయుట, మొదలగు అతిసాహసకృత్యములను తాము చేయుటకు ధైర్యస్థైర్యములు లేని వారగుదురు యని భారతీయాభివృద్ధిని కోరువారు చెప్పవచ్చును. అట్లే ఇప్పటి బ్రాంచిస్కూలు బాలురలో ఎవరైనను నొకసాహస కార్యమును కావించి అఖండయశస్సు సంపాదించినచో, మనకమిటీ వారి ప్రస్తుత ప్రవర్తన సంస్తవనీయము. అందులకు మనమెందరము కృతజ్ఞులమగుదుము. కమిటీసభ్యులలో 10 గురు న్యాయవాదులు. తక్కినవారిద్దరు శేముషీలో హైదాంతో నెంతమాత్రము తీసిపోవువారుకారు. 13 గురిలోను ధనాఢ్యులుకలరు. కమిటీలో సభ్యులుగానుండుటకు కోరుకురేగాని, ఆసభ్యత్వమును బొందినతర్వాత, బాలురయొక్కయు, ఉపాధ్యాయులయొక్కయు చిత్తవృత్తి నాలోచింపక, వారి యభివృద్ధిని మనస్సున నుంచక, తమబాధ్యతలను విశాలహృదయముతో గ్రహింపక కేవలము నిర్మల బుద్ధితో ప్రవర్తింపు మనకమిటీ సభ్యుల గుణగణములను నేమని కొనియాడవచ్చును. ఇప్పటికైనను నిద్రమేల్కొంచి, ఈసమస్యను తీర్చునట్లుగాని తమ నిజాభిప్రాయమును పౌరులకు వెల్లడిచేయుదురుగాక.

సైన్సులెక్చరు హాలు.

1920 వ సంవత్సరమున కళాశాలను నిర్మించిరి. హైస్కూలులో సెక్షన్లను ఎక్కువచేసిరి. కళాశాలలో గూడ విద్యార్థుల సంఖ్య హెచ్చినది. అయితే మనకమిటీసభ్యులు మాత్రము వారికాన్పు వసతివిషయములను గురించి యాలోచించుట మానివేసిరి. విద్యార్థులవల్ల ఆదాయము ఎక్కువగ వచ్చుచున్నదేకాని దానిలో నొకపాలైనను వారిసౌకర్యములకు వినియోగింపబడుటలేదు. ఇప్పుడు సైన్సులేబరేటరీకి ఇంటును విడదీయుటు జూనియరు, సీనియరు క్లాసులకును, 6 వ ఫారము నాలుగు సెక్షన్లకును 5 ఫారము నాలుగు సెక్షన్లకును ఒకటే హాలు. 4 ఫారము సైన్సునుపన్యాసభావముతో చూచెదరు. లాబొరేటరీని వదలి సైన్సును నేర్పుట బోధించినను విద్యార్థుల మనస్సులలో చొరవదని వివేకుల దృఢాభిప్రాయము. 4 ఫారముసైన్సు ఉపాధ్యాయుడు ప్రతిదినము ప్రతిగంట తనసామగ్రిని ఈ మాలల్లానునుంచి ఆ మాలల్లానునకు పలుమారు మోయుచు, ఒకప్పుడు మోయించుచు, వీధిన పింగాణి గ్లాసు గిన్నెల నమ్మువాని చందమున తిరుగుచుండవలెను. ఒక్కొక్కప్పుడు సైన్సుహాలును కాలేజివారు ఆక్రమించినప్పుడు స్కూలువారు తియరీ పాఠములైనను చక్కగ చెప్పలేక, మఱియు చెప్పవలసియుండును. మనకమిటీ సభ్యులకు ఉపాధ్యాయుడనువానికి కొంచెఆత్మగౌరవమున్నదను సంగతి పొత్తుగా తెలియనట్లున్నది. కావున, వేఱొక సైన్సులెక్చరుహాలు అత్యావశ్యకమనియు, బాలురకేగాక ఉపాధ్యాయులకుగూడ అది చాలసుఖదాయకమనియు తెలుపుచున్నాను.

గ్రంథాలయము.

దీని దురవస్థను చూచువారికిని, వినువారికిని, పొంగిపొరలుచుండక దుఃఖము రాకమానదు. దేశ రాష్ట్రమునందంతటను, ఎన్నియో కళాశాలలకు సంబంధించిన గ్రంథాలయములున్నవి కాని ఇంత విషాదకరమగు నట్టి దెచ్చటనులేదు. ఇదిదొంగలయు కళాశాల గ్రంథాలయమా యని యనవలసియున్నది. మరలు, మేకులు బయలుపడ్డ రెండు 19 వ శతాబ్దపు మేజాలు, ఏదో ఒకసంగ్రామమున నాలుగవ కాలును పోగొట్టుకొన్న దేమోయను నట్లు రెండుకుర్చీలు ఈగ్రంథాలయమును అలంకరించి యుండెను. శ్రీ. మా. వెంకటరంగయ్యగారు స్వప్నము ఒకసారి తప్ప, ఇటీవలయువగా ఈ పఠేచ్ఛగా బాలుర ఉపయోగార్థముగాని, ఉపాధ్యాయులు రెఫరెన్సుకు గాని నూతనప్రచురణములను యథావిధిగా కొనుచుండక నిలిచిపోయినది. ఆ ఆ తరగతుల ప్రతిసంవత్సరపు పఠనీయగ్రంథములకు ఆమరుసటి సంవత్సరము కొత్తనెంబర్లనిచ్చి బీరువాలలో ంచెదరు. ఈ గ్రంథాలయము ప్రస్తుతము ఈ విధముగతప్ప ఇంకే విధమునను నభివృద్ధిగాంచుటలేదు. అయినను నాకు జూడ ఒకమంచియుపయోగము దీనియందు కాన్పించుచున్నది. అనగా భారతీయ జంతుశాస్త్రజ్ఞులలో నెవ్వరైనను రావించి, వారిచే ఈగ్రంథాలయమునందు చచ్చిన, నావచ్చు, దిమ్మలుండు సంస్థలములను, ఎలుకలను, బొద్దింకలను, ఇప్పకొన్నచో అచ్చటనుండు బూజు పురుగులను, ఎక్కువగాపరీక్ష చేయించి, వారు కనిపెట్టు గ్రంథజాలమును మన కళాశాల గ్రంథములలో ప్రతిరూప ప్రచురింపకొనవచ్చును. మనెల్లు మెంబర్లకు పుత్రిస్నాలు దాని పుస్తకములను మనబాలురచేతనే కొనిపించవచ్చును. నిమకనీయ గ్రంథము చేయవలయునని కాదా?

(సశేషము.)



సూపరెంటు మార్పు.

—:o:—

జిల్లాపోలీసు సూపరెంటెండెంటుగారగు సి. కరుణాకర నాయుడుగారు ఫార్-లౌ-లా- సెలవుపైని ఈనెల 14తేది స్వగ్రామమువెళ్ళిరి. వీరు తొమ్మిదిమాసములు మాత్రమే ఈజిల్లాలోపనిచేసిరి. వెంకటగిరిజమీందారీలో జరుగుచుండినపోరాటమున వీరుజూపిననాయ్యవిచక్షణ రైతులుమరువజాలరు. గోవిందంరెడ్డిగారి లాఠీచార్జివిషయమునను, డాక్టరు లంకాసుందరంగారి అరెస్టువిషయమునను న్యాయవిచారణ జరిపి క్రిందియధికారులను శిక్షించి అక్రమముల నాపిరి. నాయుడు స్వతంత్రుడు, అబద్ధముల నాదరించువాడుకాడు. తన అంతరాత్మను అక్రమమని తోచినవిషయమున దానిదృక్కొని వినియోగించని చేయుటలో నిరుపమానుడు. శీర్షాధికారులు, మోపూరులందు పోలీసు వారి అత్యాచారములను, తను గానుటలో, మొదటివాడుకాకపోయినను. వానికప్పుడున్నక నిజస్థితిని ఉన్నతోద్యోగులకెఱుకపరచినర్వ సాక్ష్యమును సరకుగొనక శాంతిస్థాపనకై అహోరాత్రములుపాటుపడినమండలాధికారులలో ప్రథములని చెప్పవలయును. ఇంతే మాత్రముననె కీర్తిశేషులైనయం. యస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు చూపినధైర్యసాహసములలో టుకలిగించినట్లుచదువరులుభావింపజనరు. వారునాటిన బీజములే నాయుడుగారుపోషించిపెంచి ఫలవంతముచేసిరి మానవేంద్రుని సామ్రాజ్యత, కరుణాకరుని దయార్ద్రహృదయము, మ్యాజిస్ట్రేటు వర్మగారి న్యాయవిచక్షణ జమీందారీరైతులయొక్క ఆశాలతను పెంపొందించుటలో సహాయపడియు రయితులయొక్క కష్టములుపూర్తిగ తీసివేయ లేకపోయినను వెంకటగిరిజమీందారీ ఉద్యమము యొక్క నిజస్వరూపమును యదార్థతను అరుంధతిప్రాబల్యమును, దాక్షిణ్య రాహిత్యమును, ప్రభుత్వ ఉన్నతోద్యోగులకు కన్నులకు కట్టినట్లు తేటపఱచి నాగరికప్రపంచ దృష్టిని నాదలకొలది సంవత్సరములనుండి ముసుగు పట్టిన జమీందారీరైతుయొక్క దుస్థితి నేటికి ప్రపంచమునకు చాటగలిగినది. ఎందరో ప్రయత్నములు చేసినను కరుణాకరనాయుడు నెల్లూరునందలియుద్యోగకాలముననే రాజుకు, రైతుకు, యిరుపురికి హితమునకు లోటులేనివిధమున శాంతియేర్పరుప గలిగి రైతులను చెప్పరాని చిక్కులపాలుచేసిన పోలీసు కేసులను ఉపసంహరించి శాంతిమార్గమే యెట్టిబలవంతులకైనను ఉత్తమోత్తమమనినిస్పష్టపరచి, సమస్తరైతుప్రపంచముయొక్క హృదయాంతరాళమునుండి వెలువడియు కృతజ్ఞతావాహినియందు నోలలాడకలిగెను. రైతులయాక్రందనమును నిరంతరమువినుచుండుటచే యొక్క దినమైన నువిదాసుఖముల ననుభవింపక నేడుస్వస్థానమున విశ్రాంతికైకొనుచున్న శ్రీకరుణాకరనాయుడుగారిని హృదయపూర్వకముగా అభినందించుచున్నాము. సర్వేశ్వరుడు వారికి చిరాయురారోగ్యములు ప్రసాదించుగాక. ఇప్పటికైనను ప్రభుత్వహృదయము మాయుద్యమముయొక్క నిజస్థితిని గ్రహించ గలిగినందులకు ధన్యులము,

---

ఈ లోపల భారతనాయకులందరు తే 19 ది బొంబాయిలో సమావేశమై సమస్యను పరిష్కరించ యత్నించుచున్నారు. నచ్చుపలికిన సమ్మతించునని అంబేద్కర్ కొంత సరళత చూపిరి.

తే 20 ది దేశమందంతట ఉపవాసము జరుపవలయునని ఆదేశింపబడినది.

గాంధిమహాత్ముని ప్రాయోపవేశ దీక్ష.

నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గముల తీసివేయవలెనను శపథము.

తే 20 ది లోపల భారతీయులు, బ్రిటిషు క్యాబినెట్, దీనిని తొలగింపనిచో నిరశనవ్రతము నవలంభింతురు.

“మరణించు వరకు నిరాహారము.”

అంబేద్కరు మెత్తబడుట- నాయకులసమావేశము.

ఈ మధ్య ప్రభుత్వమువారు ప్రకటించిన సాంఘిక పరిష్కార దత్తీయమందు నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గముల నేర్పరచిరి. కాని హిందూ సామాన్య నియోజక వర్గములందుగూడ ఓటింగుహక్కు నొసంగిరి. ఇది హిందూసంఘము విచ్ఛిన్నకారిఅనియు, శాస్త్రముచే బహిష్కరింపబడిన జాతి మరల చట్టముచే వేరుచేయబడునని జాతీయవాదుల వాదము. దీనికి అనుగుణ్యముగా నిమ్నజాతి నాయకుడగు ఎం. సి. రాజా, హిందూసభా నాయకుడు మూంజీగారలు ఒక ఒడంబడిక కుదుర్చుకొనిరి.

కాని ప్రభుత్వ పక్షపాతులయిన డాక్టర్ అంబేద్కర్, శ్రీనివాసన్ మొదలగువారు ప్రత్యేక నియోజక వర్గముల గావలయుననిరి. దీనికి దోడు తమ జాతి అంతయు దీనినే వాంఛించు చున్నదని తెలిపిరి గాలిసమాచారము తెలిపిరి. అంబేద్కర్ మొదటి రౌండు టేబిల్‌సభలో జాతీయ భావములు వెలిబుచ్చి ఎందులకో మరల మారియుండిరి.

గాంధిమహాత్ముడు మార్చి తే 11 ది మొదలు, హోం మెంబరు, ప్రధాని మాక్డోనాల్డ్ గారలతో యీ విషయమై ఉత్తరప్రత్యుత్తరములు నడిపి, దీనిని సవరింపనిచో నిరాహార దీక్షతో తన ఉజ్వల జీవితమునకు బలిగా ప్రాణములవిడచెదననియు, సవరింపనిచో ఈ20 తేది దీక్షప్రారంభింతురనియు కృత నిశ్చయము తెలిపిరి. ప్రభుత్వము దీనికి సుముఖత జూపక మహాత్ముని వదలివేయ వలెనని యున్నారు.

అక్రమ సెస్సులు.

న్యాయ సమ్మతములు గావు.

జమీందారు, రయితులవద్ద తనకు చట్టప్రకారము చెందవలసిన రెంటు తప్ప యే పేరుతో గాని, యే మిషతోగాని చట్ట సమ్మతముకాని అధనపు పన్నును వసూలు చేయరాదను.

అని యెస్టేట్సుల్యాండు ఆక్టు 143-వ సెక్షను ఘోషించుచుండగా వెంకటగిరి సంస్థానమువారు షుమారు 30 సంవత్సరములనుండి "యిరిగేషను సెస్సు" అనుపేరుతో కంచెపల్లెకు పోలినంత్లైకి శాము సర్కారుకు యిరిగేషను సెస్సు చెల్లించుచున్నామనే మిషతో వసూలుచేయుచూను దేవాలయముల నెపమున శివునిపేర (రు 1-కి 0-0-2), కోదండరామస్వామి ఉత్సవం (రు 1-కి 0-0-2) నను పేరలగు రయితులవద్దనుండి ప్రతిసంవత్సరము వసూలుచేయుచుండుట యీనాటికైనను అంతరించుట రయితులకు సంతోషకరమైన వార్త. కట్టకడకు వెంకటగిరి తహసీలుదారు సెట్టూరు రయితులకు పంపిన నోటీసులలో పై పన్నుల వసూలునిలిపితిమని ప్రకటించినారు. ప్రభుత్వమువారు యిప్పటికైనను కనులు తెరచి యీ అక్రమ సెస్సులను అంతరింప జేసినందులకు రయితులు గాఢమైన కృతజ్ఞతకు పాత్రులు. హెచ్చారు వృత్తాంతాలు తెలియక గాని మరియే కారణముచగాని వైవిధ్యమైన పన్నులను వసూలుచేయ ప్రయత్నించు జమీందారు కర్తల యొక్క ... తో ప్రవర్తింపవలెనని మా రైతుసోదరుల హెచ్చరించుచున్నాము.

తియ్యని పన్ను.

దేవస్థానములను శిథిలముచేయుట ధర్మసత్రములను బాగుపరచుట అను నెపముతో యితర జమీందారీలలో వసూలుచేయబడుచుండిన "తియ్యని పన్ను" అక్రమమైనదని మద్రాసు హైకోర్టువారు (13 మద్రాసులా జర్నలు 379-వ పేజీ చూడుడు) తీర్మానించిరి.

మామూళ్లు.

రయితు అనుభవించు భూమికి ప్రతిఫలముగాగాక రయితు భూమితో సంబంధించక రయితు యిష్టముపై ఆధారపడి వసూలు కాబడునట్టి పన్ను యెన్ని సంవత్సరములనుండి వసూలు చేయబడుచుండినను యిట్టి పన్ను యివ్వవలెనని రయితుకు జమీందారుకు మధ్య ఒడంబడిక యున్ననూ అట్టి మామూలుగానీ, ఒడంబడికకాని యెంతమాత్రము చెల్లనేరదు (17 మద్రాసు పేజీ 45 చూడుడు.)

"న్యాయవాది."

డిప్టీసూపరెంటు.

వెంకటగిరి రయితుల యాందోళనను అణగ ద్రొక్కుటకై ప్రత్యేకముగా నియమింపబడిన డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రాజులు నాయుడుగారు కాలవశమున సెలవులకొంద భీకరారణ్య ప్రాంతములకు బదిలాయింపబడిరని పాఠకులకిదివరకే తెలిపియుంటిమి. వారికి మారుగా మనజిల్లాకు పంపబడిన శ్రీ రహీమాన్ సాహెబుగారు చాలా సౌజన్యులనియు యదార్థవాదులనియు ప్రజలక్షేమమును అచిరకాలములోనే సాధింపగలవారనియు తెలియుచున్నది. దీర్ఘకాలమునకైన వెంకటగిరి రయితులకు రాజుకు రాజుగారితో తగాదాలకు దండనాధికార్లకు వసూగణముగను ఈ ఆఫీసరు వెంకటగిరి వార్తావహులకు నిజమయిన సుఖశాంతి చేకూర్చగలరని నమ్ముచున్నాము.

శ్రీ వెంకటగిరి కుమార రాజాగారు యీనాటికి మద్రాసు శాసనసభకు ప్రజల ఓట్లపై ఆధారపడరని తెలియుచున్నది. యీ వార్త సత్యమయినచో శ్రీవారు వెంకటగిరియందు విశేష కాలము ఉండుట నిశ్చయము గాన రాజకార్యములు రయితు కార్యములు, కుమార రాజాగారి చాక చక్యముల వలన చక్కబడునని ఆశించువారము. శ్రీవారు, శ్రీవారికి సంభవమగు యీ విశ్రాంతి కాలము యిదివరకు దేశిరెడ్డి శేషారెడ్డిగారికి వాగ్దత్తముచేసిన వెంకటగిరి రయితుల ప్రాముఖ్యము అనులు లోనికి వచ్చునని తలచెదము.

వెంకటగిరికి నెల్లూరికి రయిలు చార్జీలు రయిల్వే కంపెనీవారు యీ నెల మొదలు తేదీనుండి తగ్గించిరి. రయితులపై కేసులు, అధనపు పోలీసు సిబ్బంది, ఉపసంహరించుకొన బడునని వారికి తెలియదు గాబోలు?

తగిన శాస్తి?

డాక్టరు లంకా సుందరంగారిని, వెన్నెలకంటి రాఘవయ్యగారిని సెట్టూరులో అరెస్టుచేసిన పోలీసు దౌర్జన్యములనుగూర్చి సంఘటనలో నెల్లూరు గోవిందరెడ్డిగారిని లాఠీలతో కొట్టిన పోలీసువారిని పోలీసుడిపార్టుమెంటు వారు డిపార్టుమెంటువిచారణ జరిపించిరని తెలియుచున్నది.

క్రొత్తపోలీసు సూపరెంటు

—:0:—

మనజిల్లాలో పోలీసు సూపరింటెండెంటుగారు నాలుగు మాసములు సెలవుపుచ్చుకొని స్వస్థానమగు మలబారుకేగిరి. వారిస్థానమున హాలెండ్ రగారు పోలీసు సూపరింటెండెంటుగా నియమింపబడిరి.

సస్పెన్షనా? సెలవా?

వెంకటగిరి వ్యవహారములలో నరసంవత్సరము నుండి జమీందారుగారికి అనవసర విశేషముగ పాటుపడినందుకై వెంకటగిరి మేనేజరుగారు (అడవిదొర) మూడుమాసములు సెలవుతీసికొనవలెనట్లు తీర్మానించినదని వెంకటగిరి అమృత వార్తావాహిని వలన తెలియవచ్చుచున్నది.

వర్షఋతువు.

బ్ర. శ్రీ. మొదలి రామకృష్ణశాస్త్రి.

పుబ్బకార్తె తేదీ 12 ది యందు ప్రవేశించుచున్నది. ఉత్తరకార్తె 26 తేదీయందు ప్రవేశించును. ఈ కాలము వర్షఋతువులో చేరియున్నది. కాని ధర్మశాస్త్ర కాల నిర్ణయమును పురస్కరించి వైశాఖాది అశ్వినాంత మాస షట్కము వసంతాది షడృతువులు త్రయమగును. దీనివలన భాద్రపదాశ్వినములు వర్షఋతువగును. భాద్రపద బహుళము మహాలయ పక్షము పితృపక్షము. ఇది దేవాస్తకాలము. "సాయంసంధ్యా పితృప్రసూః" కొందరిమతానుసారము "వృశ్చికేవర్ణ్యం యాంతి నిరాశాః పితరోగతాః" అనుటవలన వృశ్చికమాసము గనుక పితృకాలమున్నది, పితృకాలమున అస్తకాల సామీప్యము విశాఖతో కాని చేయుములందు తెలియదు, అంతివరకు వర్షఋతువును చెప్పవలసియుండును. అశ్విన బ 30 లు దీపావళి, ఇది అస్తమ

ణం చిహ్నము. కనుక భాద్రపద ఆశ్వయుజముల వర్షముకురునని చెప్పుటకు ఆధారములున్నవి. గాలికాలమని యొక కాలమున్నది. "శ్రావణ భాద్రపదములు చేటలు గాలిపోవు కాలము" అని ప్రతీతికలదు. అనగ విశేషించి పడమటి గాలికొట్టు కాల మిదియై యున్నది.

మాలపున్నమికి మనుకున పడునని, పడమరగాలికి ప్రతీతియున్నది. మాలపున్నమ భాద్రపద శుక్ల ౧౫ లు. అందువలన మనదేశములో మంచివర్షములు కురియుటకెది. అది మొదలు రెండుమాసములు కార్తిక పూర్ణిమ వరకు వానలు కురియుకాలముగును. దానివలననే "కార్తికము కడవానల"ని చెప్పెదరు. కార్తికపూర్ణిమలో పూర్ణిమాంత కార్తికము చెప్పుదు.

ఆశ్వాని నక్షత్రములో మంచి వానలు విస్తారముండవు. ఉత్తరానక్షత్రములోవనే మెండు వానలు. ఉత్తరకార్తె విత్తుల వల్లకమునకు కడపటిది, "ఉత్తరనూని ఎత్తరగంప" అనగ విత్తవాల నంపను ఉత్తరలో ఎత్తి, వర్షములేకున్నను భూమిలో విత్తుట అలవాటు. అవలర్షమునకు విముల చును. తప్పక పైరు మొలకెత్తును కలదని నమ్మకము.

వర్ష యోగము.

సెప్టంబరు నె 26 ది వరకు ఉత్తర కార్తెయున్నది. పై ప్రకారమిది వర్ష ఋతువులో చేరిన వానియారంభ కాలమై యున్నది. ఇందులో గురు శని బుధులు సౌమ్య నాడీచక్రము చరించుచున్నవారలు. కనుక విశేషము ఉరుములు గాలి, కొలదిపాటి వర్షము కురియుట కవకాశముకలదు.

శ్లో- జీవసౌర్య సౌమ్యశ్చ రవిహెమ్యేవ నాడికా
అతిగజలం మహావాతం అల్పవృష్టిఫలప్రదం.

భాద్రపద బ ౧౦ లు తే 25-9-32 ది, ఈ చేలావలకలని ౭ దినములలో మంచివర్షము కురియవచ్చును.

శ్లో- ఏకనాడీసమారూఢా చంద్రమాధరణీసుతౌ,
యదిసృష్టే భవేత్తేషు తదావిశ్వాసకంజక్

అను ప్రకారముకు-ప్ప, గురువులు జలనాడిలో సంచరించెదరు. ఈసమయములచంద్రయోగముగనున్నది.

శ్లో- జలరాశౌ చే చంద్రే జామిత్రే చపంచమే
అష్టమానుర్వ్యభ్రగుష్మైవ కుర్యాదే కార్ణవం
జగత్.

అనుప్రకారము చంద్రశుక్రులు కటకమునను, సప్తమమున శనియును యున్నందున నిద్రభక్తి వర్షయోగము. కుజసంబంధమంత ప్రతికూలతకాదు. కావన్ సమయములో వనులు ప్రవహింపగల వర్షము రాగలదని ఆశించుచున్నవాడను.

వెంకటగిరి యెస్టేటుముచ్చట్లు.

ఈమధ్య వెంకటగిరిలో మంగలివాండ్లకు పనెక్కువైంది. రీట్రెంచిమెంటులో మూలిన తెల్లవెంట్రుకలున్న వారినంతా యింట్లకు పంపుతున్నారట అందుకోసరం రానురాను రాతురే మంగళ్ళ వారిబడి అంగుళలోను నుండే తెల్లవెంట్రుకలం

వెంకటగిరి రైతుల కానినల్యము.

మహారాజశ్రీ మోపూరుగాంధి మునుసబ్ గారికి:—

అయ్యాయుపాటు ఖండా చారెస్టు గార్లు దుర్యోధనుల వీరాస్వామి వ్రాయునది.

రేపు వుదయం శ్రీ శ్రీమహారాజకుమార్ బహదర్ (రాజాగారి రెండవ కుమారులు) వారు నాతేలకించె సరసత్తోలించుటకు దయచేయుచున్నారు. గాన సదరుపనిన తోలుటకు మీ యిలాకా గ్రామాల రైతులను సరసకు పిలుచుకొని రేపుఉదయం 7 గంటలకు సిద్దాపుపాటిచెర్వు వద్దకు పిలుచుకొని రావలసినట్లు శ్రీ శ్రీ వారి శెలవు గనుక తెలుపడమైనది.

(సం) దు. వీరాస్వామి.

11-9-1932. అ-సా-గార్డు.

తా కూడ తెలుసుకున్నారట. అట్లావూడ బెరికించటం దువ సమర్ధులను, విద్యాధికులను నైన శితాపతిరావు గార్ని యింటికిదయచేయుమన్నారట. బోను లంచాలు తీసుకొని ఉద్యోగులుండడం వల్ల తక్కినమాక్కంతా తలగొట్టినట్లుండదు? భోగంవారి బజారులో పతివ్రతలనుంచుతా?

* * *

ఇదే తరువృద్ధుపు అసిస్టెంటు దివానుగారి నెల్లావుంచాలయ్యా అంటె వార్ని నిలిపితే కొమారుడు కూడా నిలుస్తానన్నాడట. కొమారుడు నిలిస్తే రైతులకు ఆరెస్టువారంట్లు రెస్టే పలహే యివస్తారా యని ఆశధమాపేసినారట.

* * *

యేదిచేసినా మా వారిపద్ధతి లోకానికి విచిత్రంగా నేవుంటుంది; రిట్రెంచిమెంటు జాపితా చదివితే నవ్వొస్తుంది వినండి, నిలిపిందరికిసంబె: నెంబరు ౯ వ న్, దివానుగారి యిల్లువూడ్చే మనిషి జీతము 1-12-4. నెంబరు ౧౮, నౌరవాళిపత్రిలో స్వీపరు జీతము 0-12-0 లు, నెంబరు ౧౯: అన్నదమ్ములకు ఆరునెలలకు పన్నెండు రూపాయల జీతగాండ్లు నలుగురు. వీళ్ళతోనా సంస్థానం ఖర్చులు తగ్గించేది? వేలకువేలు, లక్షలకులక్షలు పెనగేఖర్చులు పెరిగినట్లెవుంటె ఈలాంటి ఖర్చులు యెన్నితగ్గిస్తె వెయ్యిరూపాయలౌతుంది.

* * *

మా దివానుగారి పెట్టెలో ఉత్తరాది దొరల్ కాయవారి ఉద్యోగ దరఖాస్తులు కట్టలుకట్టలుగా వున్నవట. అందుకోసరం తెల్లవెంట్రుకలు కనపడ్డ వారికంతా వూడ పెరుకుతారని భయపడుచున్నారు. జమీందారీమేరియాలలో చదువుకున్నవారికి ముందు ఉద్యోగాలివ్వి తర్వాత ఈజిల్లావారికివ్వి అటుపైన ఉత్తరాదివారిని చూస్తెబాగుంటుంది. నైజాములో "ముల్కి సర్టిఫికేటు" (ఆదేశంలో పుట్టినట్లు సర్టిఫికెటు) వుంటేనేగాని ఉద్యోగమివ్వరు. యిప్పుడు నైజాముగారి ఉస్మానియా యూనివర్సిటీ కాలేజిలో చదివిన వారికితప్ప యితరులకు ఉద్యోగాలివ్వకుంటేరు. అభిమానముంటె అన్ని జరుగుతవి. నెల్లూరు జిల్లాబోర్డులోపంచాయతీ ఆఫీసరు ఉద్యోగం ఈజిల్లా వారికే యివ్వాలన్నందని తీర్మానిస్తే అతీర్మానాన్ని కాలదన్ని కుమార రాజా గారు పరాయిజిల్లా వారికిచ్చినప్పుడు దివానుగారు మాత్రము కొత్తపంథా అవలంబిస్తారా?

* * *

నగరి పిల్లకాయలని వెలమదొరల సంస్థానాలలో దాసీలిద్దలు తండోపతండాలుంటారు. వీరిలో ఆడపిల్లలకు పెండ్లిండ్లుచేయరు. వ్యభిచారములోనే కాలంగడపాలని దొరల ఉద్దేశము. వెంకటగిరిలో రెండేళ్ళక్రిందట యిద్దరుదాసీపుత్రికలకు వివాహము జరిగింది. అదిచూచి జమీందారుగారు మండిపడి పెండ్లికిపోయినవారినంతా ఉద్యోగాలు వూడపెరికారు. అసంతానం వెంకటగిరిలో తండోపతండాలున్నారు. యీదాసీపుత్రికలు పరాయిదేశాల్నుంచి భాగ్యవంతులైన పురుషుల్ను దిగుమతిచేస్తుంటారు. వీరికి సంస్థానమువారు భోంచేసిన ఎంగిలి మెతుకులు వేస్తుంటారు. పాపం ఈ అచారంతప్పించలేక వేంకటేశ్వరుడైనా యీ రొంగిలికూటికి ఆసిస్తారు. కాలమహిమవల్లను యీపద్ధతిపోగొట్టడం యెస్టేటువారికి కీర్తికరమైంకదాయ కంగావుంటుంది. ఆరోంగిలి కూటికొంటె భత్యాలిచ్చె పద్ధతి మారిస్తె రాబోయే పత్రికారులైనా మంచి అభిప్రాయాలు రాస్తారు.

ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ బిల్లు-సెలెక్టు కమిటీవారి సంప్రదింపులు.

ప్రజాప్రతినిధులులేని సెలెక్టు కమిటీ నివేదకను ప్రజాప్రాతినిధ్యము వహించని సభ నమ్మచుట.

రైతుబిడ్డ మునుస్వామినాయుడుగారి ఉదాసీనత.

సెలెక్టు కమిటీ జమీందార్లకు లొంగిపోయినది.

1908 సంవత్సరములో తయారు చేయబడిన ఆక్టు అసంపూర్ణముగా నున్నదనియు దానిని సవరించవలయుననియు పెద్దలందరి అభిప్రాయమై యుండెను. ప్రభుత్వమువారు 1914 మొదలు యిదివరకు అనుకూలమైన కాలమునకు చేసిరి. ఈ మధ్యకాలములో ఒకటికి రెండు సెలెక్టు కమిటీలు వేసి వారు బిల్లును తయారుచేసి ప్రభుత్వము వారికి పంపిరి. అట్టి బిల్లులేలాగా లక్షలాది ప్రజలు కోరి విద చేసినప్పటికిని ప్రభుత్వమువారు నిరాకరించి రైతులను సరియగు ప్రాతినిధ్యము లేని ఈ కౌన్సిలులో ప్రవేశపెట్టిరి. బిల్లును అభిప్రాయము వ్యతిరేకముగా నున్నను ప్రభుత్వమువారు సరకుగొనక బిల్లు ప్రవేశపెట్టిరి. బిల్లు సెలెక్టు కమిటీకి పంపబడెను.

రైతు మెంబరు నిరాకరణము.

సెలెక్టు కమిటీ నిర్ణయించుటలో రైతులకు చాలా అన్యాయము జరిగినది. జమీందారులను, వారిపక్షము వారిని జాస్తిగా నుంచిరి. రైతుల కొరకు పోరాడగలవారు ఒకరిద్దరి కంటె జాస్తి లేరు. శ్రీ వల్లభాని సత్యనారాయణచౌదరి గారినైనను కమిటీలో వేయవలసినదని కొందరు కోరిరి. కాని జమీందారులు యిష్టపడనందున నిరాకరించబడినట్లు తెలియుచున్నది. శ్రీ రామదాసు పంతులవారినైనను వేయవలసినదిగా కొందరు సలహాయిచ్చిరి. అదియు నిరాకరించబడెను.

ఈ కమిటీని కౌన్సిలు వారంతా ఒప్పుకొన్నారని తలయూచిరి. జస్టిసు పక్షమువారంతా జమీందార్ల పక్షమువారు; కౌన్సిలులోని వ్యతిరేకపక్ష నాయకుడు జమీందారులుగారు; యిక నెవ్వరు ఈ కమిటీని ఆక్షేపించగలరు?

మునుస్వామి నాయుడుగారి మౌనదీక్ష.

ఈ కమిటీవారికి జూలై తే 8 దీని పనిగా లాభపలసియుండెను. ఈ రహస్యము రైతులెవ్వరికి తెలియదు. తెలిసిన యెడల రైతు సంఘమువారు ఉదాసీనము వహించిరి. రైతులకొరకు పాటుపడతానను కొన్న మునుస్వామి నాయుడుగారు తమ తిరుగుబాటు రైతుసంఘమువారికైనను హెచ్చరిక యిచ్చినవారు కారు. యెట్లయితేనేమి ఒక్క సవరణగూడ రైతుల పక్షమున సెలెక్టు కమిటీకి రాలేదు. చిత్తూరు రైతుల పక్షమున పోరాడతారనుకొన్న సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు కైనను సవరణ తేలేదు.

సెలెక్టు కమిటీవారు తే 15-7-32 దిన మద్రాసులో సమావేశమైరి. అందులో జ. మునుస్వామినాయుడుగారు, పార్థసారథి అయ్యంగారు గాని హాజరుకాలేదు. ఆ సమావేశములో జరాయితీ హక్కును గూర్చిన ప్రశ్న రైతులకు ప్రతికూలముగా పరిష్కరింపబడినట్లు తెలియుచున్నది. కొందరు సెలెక్టు కమిటీ సభ్యులను నెల్లూరుజిల్లా జమీందార్ రైతుసంఘ ప్రతినిధులు దర్శించగా బిల్లు ప్రస్తుతం రాదని మునిస్వామి నాయుడుగారు చెప్పినారనియు, అందువల్ల తాము ఉదాసీనంగా ఉన్నామని సెలవిచ్చినారు. దీని మరి రహస్యమేమిటో?

రైతుకు కేవలము వ్యతిరేకము.

బిల్లు సెలెక్టు కమిటీలో చాలాభాగం పూర్తి అయినదట. అక్టోబరు ప్రథమమున కూడనున్న శాసనసభకు యీ బిల్లు రానున్నది. ఇప్పటికి తీర్మానించబడిన వరకు చాలాభాగము రైతులకు వ్యతిరేకంగానే తీర్మానించబడినట్లు తెలియుచున్నది. రైతు భూమి విషయములో చాలా అక్రమము జరిగినట్లు తెలియుచున్నది. ఎవరు రైతు ప్రశ్నను గూర్చి పాటుపడేది? ఉన్నవారిలో పోరాడతగినవారికి యీ గొడవే అర్థంకాదు. ఒకరిద్దరు నోరు తెరచినను బలములేనప్పుడు యేమిచేయగలరు? ఒకానొక విషయము లెజిస్లేటివ్ సభ్యుడు జమీందార్లకే ఓటుచేసెనట! యిట్టిపరిస్థితులలో రైతులకు క్షేమము కలుగునని ఆశించుట కల్ల. శిస్తు బాకీకి తిరుగులేక 12 సంవత్సరాలు ఉండవలెనని జమీందార్ల అభిప్రాయములు. ఔను! రైతుల ప్రతినిధులమని జమీందార్లు శాసనసభలో దూరినప్పుడు రైతుకు రక్షణేది. "పులిదాస్యముకు పెరుగుతుందా?" విషయాలిట్లున్నవి. జమీందారీ రైతులు యిప్పటికైనను మేల్కొని సభలు చేసి తమ అభిప్రాయాలను ప్రభుత్వమువారికి తెలిపి తగిన ఆందోళన చేయకున్న శాసనసభలలో ఏ మాత్రము రైతుకు న్యాయము కలుగదు. గాన రైతులెల్లరు వెంటనే మేల్కొనవలెను.

నచ్చకపోతే నేనేమి చేసేది?

—:o:—

వ్రిల్లోవినాయక వ్రదర్శనము.

—(౧)—

మరల అభినయ మురళి వారు రేయి, ఈ వా టి బెజవాడ పురిక్రీడ సమయంలో కుదురుతుందేమో అని వుంటుంది. గాంధీ మొన్న ప్రహ్లాద నాటకము మరణానంతరం గాంధీ కృష్ణుడితో వచ్చిన అర ణ్యంలో. సంబరమే ఒక వినోద ప్రదర్శన — నాటక ము అద్భుతంగా వెడలి అయినా తుదివరకు ఒకరూ కదలలేదు. ఈ ఉత్సాహమెందుకంటే మరి ఏమో? చిత్తూరు ప్రహ్లాదుడు!

*　*　*

అనుకరణలో తెనుగువారు ప్రసిద్ధులు. హిరణ్యకశిపుని వేషధారణాలు రాఘవాచారి దగ్గ ర అడుగుకుండా లేవు- వారిని పాటలు గొప్ప సుస్వరంగా కంపెనీవారికి. రెండూ చేతులు మారడంలో కూడా. రాయప్రోలు కన్న కమ్మటి పాటకు గదా పోతాం, అదిలేకుంటే దేనికి పోతాం లేద న్నమాట! వనజాక్షి పాటలోని గానపాటవం లభి అంతా మన్నిస్తాం. ఇక నారదుడు భక్తుడైన ది మొదలు పాటల క్వాంటిటీకి తగిన క్వాలిటీ-అంటే మాధుర్యం కనబడకుండేదు. విష్ణువు పాడిన నార దుడు దిండులు దొర్లించాడు భజనమందిరంలో అల వడ్డ పారవశ్యపు హంగమే! లీలావతి సింగారము ఏమీ బాగాలేదు; నెత్తికి కట్టుకొనిన జాలరి తట్టు మోసే ఉప్పరివాడి చుట్ట మాదిరి వుండింది. మొదట నుంచి చివరవరకు నాటకానికి శక్తిలేదు.

*　*　*

ఇక చిత్తూరు ప్రహ్లాదుడికి జోహారులు! ఆ యీయన చేసిన సుబ్రహ్మణ్యంగారికి అభినందనాలు. మాలో ప్రహ్లాదుడి గురువు వెంకటరత్నంగారనిగా డా సెభాస్ అనక తప్పదు. చిత్తూరు అబ్బాయిది కాంతివెల్లువలో మునిగిన ముఖము-ముఖానికి తగిన భావప్రదర్శనం- వీటికి మహా మెరుగు పెట్టిన పార వశ్యాల గురించిన హస్తపాట-అభినయ ప్రదర్శించిన రంగస్థలము- హా! చాలా బాగుండినాయి. నాటకాన్ని పాటకచ్చేరి చేయడం మాకిష్టములేదు న్నా మొన్న మొదటి తరగతిగా చేశారు పిల్లవాడు.

*　*　*

మనము వ్యాకులమై యుండినా నైకి నిమ్మ ళంగా వచ్చినవారి పనిచేసి పంపటం విష్ణువుకు గొ ప్పకే కృపాకటాక్షమని. [illegible] అంత్యకాలములో అంబుజాక్షితో కలుపు [illegible] కాన్షనంచి [illegible] కాల్లకు [illegible] పరమ [illegible] ఏకాంతగా హా వం ఆయనగారు అలవా[illegible] అట్లనే చూడు కో మనిపారు. [illegible] ఆనందాలు, కర్రిమందు [illegible] పాటలో చెప్పి పంపినారు.

*　*　*

విష్ణుస్వరూపం [illegible] ఇట్టి [illegible] నాకు నచ్చేవాటు [illegible] న పెద్దలు [illegible] అంచున [illegible] టుంది. [illegible] మంగలి తలను కుదిరించువేయడమేగా! [illegible] గట్టుకోని పోవడానికి [illegible] ఏమి? లేకుంటే [illegible] నారదునికి ఏం పాటే మొలుసు [illegible] వుండటం భాగ్యం [illegible] మాదిరి [illegible] దం [illegible] పెద్దలు [illegible] సంతోషించాలి.

*　*　*

ఇక నారద జగన్ గాత్ర సంగతి-వా నుంటుం దని డబ్బుఖర్చుపెట్టి [illegible] ఆల్లరి చేయడం సులభమే! కానీ అనవాలు నాలాలుగా, పెదమనిషికరపోకా వుండాలి. [illegible] పాదరక్ష ప్రసాగ[illegible] గలభా నిమ్మ ళంగా జరిగి పోయింది. [illegible] ప్రేక్షకులు ఎవరు తిరుగకుండా వుండాల- ఇది గలభాను పోగొట్టాననే మని 144 తో పోలీసువారు సైబడరనుకుంటా-ఇం తటా ఇదివున్న సంగతి.

*　*　*

మనవారిని సద్భావంతోనే వివర్శించా కోవడటికే ప్రయోజనంలేదు- మన్నిచాల.

—నాలికమ.

—

*　*　*

వెంకటగిరి హైస్కూలులో స్కూలుఫైన లు విద్యార్థులు 18 కి 6 మందిప్యాసైనారు. ఇంత అధ్వాన్నము యే హైస్కూలులో లేదు. ఉపాధ్యా యులు రెసిడెంటు గావకీయంలో పాల్గొనడం వల్లనే విద్యార్థులకు యీకర్మం పడుతున్నది. ఇకముందు స్కూలుఫైనలు విద్యార్థులే అంతర్థాన మౌతారేమో యీ హైస్కూలులో పని భయ వేస్తుంది.

ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవ రణ బిల్లు సెలెక్టు కమిటీ మెంబర్లు.

—

1. శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారు.
2. „ ప్రకాశం ఆంధ్ర మునిస్వామి నాయుడుగారు.
3. „ బొబ్బిలిరాజాగారు.
4. „ వెంకటగిరి కుమారరాజాగారు.
5. „ కుమారమంగలం జమీందారు- డాక్టరు సుబ్బరాయన్ గారు.
6. „ ఖాన్ బ॥ యూసఫ్ అలిసాహెబ్, గారు.
7. „ పర్లాకిమిడి రాజాగారు.
8. „ రివిన్యూ మెంబరు క్యాంబెల్ గారు.
9. „ సి. ఆర్. పార్థసారథిఅయ్యంగారు.
10. „ సి. సింహాచలముగారు.
11. „ కె. ఆర్. వెంకటామిరయ్యర్, గారు.
12. „ సి. యస్. రత్నసభాపతి మొదలియార్ గారు.
13. „ ఎ. రంగనాథ మొదలియార్ గారు.
14. „ యం. ఎ. మాణిక్యవేలు నాయకర్ గారు.

—

వెంకటగిరి రాజాగారి మీద దావా.

—

లేటు మహారాజాగారి తమ్ములు రాజా వేణుగోపాల కృష్ణయాచేంద్రుల వారి కుమార్లు శ్రీ రాజా రాజేశ్వరరావు, రాజా మహేశ్వరరావుగార్లు వెంకటగిరి యెస్టేటు మీద తమకు యివ్వవలసిన అల వెన్సుకుగాను రు 150, 000 లకు నెల్లూరు సబ్ కోర్టులో తే 4—7—1932 దిన దా వా వేసిరి.

ముద్రాపకుడు సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకటామిరామానాయుడు, జమీందారీరైతు ముద్రాక్షరశాల, గాంధీపార్కు నెల్లూరు.